


నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 4 ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


# సంజయ్ VS జీవన్ రెడ్డి





- కాంగ్రెస్ టిక్కెట్ల కేటాయింపులో ఎమ్మెల్యే మార్క్...!
- 50 వార్డుల్లో 35 కు పైగా ఎమ్మెల్యే వర్గీయులకు దక్కిన టికెట్లు
- మండిపడుతున్న జీవన్ రెడ్డి వర్గీయులు
- ఇందిరా భవన్ ఎదుట సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల పేర్లను మంగళవారం ప్రకటించారు. అయితే టికెట్ల కేటాయింపులో ఎమ్మెల్యే మార్క్ కనిపించింది. 50 వార్డులు ఉన్న జగిత్యాల పట్టణంలో దాదాపు 35 వార్డుల్లో ఎమ్మెల్యే వర్గీయులకు టిక్కెట్లు కేటాయించారు. ఈ క్రమంలో పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తలను పక్కన పెట్టి అసలు పార్టీ జెండాను మోయని వారికి టికెట్లు ఇచ్చారని పలువురు జీవన్ రెడ్డి వర్గీయులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ కు చేరుకొని జగిత్యాల ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించిన అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అనిచ్చితి వల్ల తామంతా తీవ్రంగా నష్టపోయినట్లు పార్టీ క్రియాశీల నాయకులు ఆందోళన చెందుతున్నారు. మరి కొందరు కార్యకర్తలు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి తమ సత్తా చాటుతామని తేల్చి చెప్పారు. టికెట్లు ఆశించి బంగపడిన కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను ధూషించారు.



2లో

## జగిత్యాల జిల్లాలో

# తీవ్ర విషాదం

- ట్రాక్టర్ బోల్తా... నలుగురు రైతుల మృతి
- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు









సూర్య మల్లాపూర్

ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదం లో నలుగురు వ్యవసాయ కూలీలు మృతి చెందిన ఘటన మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో మం గళవారం సాయంత్రం చోటు చేసుకుంది. మొగిలిపేట్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు రత్నాపూర్ శివారులో పసుపు కోతకు వెళ్లి తిరిగి ట్రాక్టర్‌లో సుమారు 11మంది మహిళలు ఇళ్లకు వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి నీటి గుంతలో (మిగతా 2లో)



## ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి దీర్ఘకాలం పాటు ఆదాయం.

- పంట సాగులో జిల్లా మరింత ముందడుగు.
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.

సూర్య,ఇల్లంతకుంట

(వివరాలు లోపలి పేజీల్లో)

## నేను చేసిన తప్పేంటి?

- నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయడమేంటి
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేదన

సూర్య జగిత్యాల ప్రతినిధి

(వివరాలు లోపలి పేజీల్లో)

## విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

- వినూత్నంగా ఆవిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు లోపలి పేజీల్లో)

### బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి

# కాంగ్రెస్ పార్టీకి మేయర్ స్థానం దక్కకుండా కుట్ర

- రాష్ట్రంలో ఏ ఎన్నికైనా కాంగ్రెస్ వైపే ప్రజలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనం
- చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



# పైసలు మావి.. ప్రగతి మాది

- కాంగ్రెస్-బీఆర్ఎస్ అవినీతి రాజకీయాలకు బీజేపీ ప్రత్యామ్నాయం
- రూ.1500 కోట్ల నిధుల వివరాలతో బుక్‌లెట్ విడుదల
- డంపింగ్ యార్డ్ సమస్యకు బీఆర్ఎస్సే మొదటి దోషి
- మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం
- భూకబ్జాలు, కమీషన్లతో కాంగ్రెస్ - బీఆర్ఎస్ అరాచకం
- 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి





# సంజయ్ VS జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మెట్పల్లి నుండి ఓ మహిళా కాంగ్రెస్ కార్యకర్త జగిత్యాలలో జీవన్ రెడ్డి ఇంటికి చేరుకుని తనకు టికెట్ కేటాయించకుండా మోసం చేశారని కళ్ళనీళ్ల పర్యంతం అయ్యారు. జగిత్యాలలోని 26 వార్డుకు చెందిన వీరబత్తిని పద్మజకు ముందుగా పార్టీ టికెట్ కేటాయించి మధ్యాహ్నం లిస్టులో నుండి పేరు తొలగించారు. ఆమె ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం కాగా డి సి సి అధ్యక్షుడు గాజేంగి నందయ్య వద్దకు వెళ్లి తన టికెట్ గురించి ప్రశ్నించగా ఆమె ముందే డి సి సి అధ్యక్షుడు పార్టీ బి ఫామ్ ను చింపివేసినట్టు తెలిసింది. జగిత్యాల కాంగ్రెస్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డిల విభేదాలు ముదిరి కార్యాకర్తల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కని జీవన్ రెడ్డి వర్గీయులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచె అవకాశాలు ఉండగా ఓటర్లను



ప్రసన్నం చేసుకోవడంలో ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాల్సి ఉంది.

### బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి

# కాంగ్రెస్ పార్టీకి మేయర్ స్థానం దక్కకుండా కుట్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ మేయర్ స్థానం దక్కకుండా కుట్ర చేస్తున్నాయని... రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనమని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ నగరంలోని వి-పార్క్ హోటల్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, భూమాఫియాకు పాల్పడిన వారు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి మళ్లీ బరిలోకి దిగుతున్నారని, దొంగలు ఎక్కడ ఉన్నా దొంగలేనని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 5వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ సభ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసే అవకాశం ఉందన్నారు.



రాష్ట్ర ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, చైర్మన్లు, పార్టీ నేతలు ఈ సభకు హాజరుకానున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీకి సీట్లు రాకుండా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్‌ను సేఫ్ సిటీ, సెక్యూరిటీ సిటీగా మార్చాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పైసలు మావి.. ప్రగతి మాది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రాజకీయాలు అవినీతి, అరాచకాలు, భూకబ్జాలతో నిండిపోయాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్ చౌరస్తా, పాత లేబర్ అడ్డా సమీపంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.1500 కోట్ల నిధులు తీసుకొచ్చానని, ఆ వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను ఇంటింటికీ పంపిస్తున్నానన్నారు. అందులోని వివరాలు తప్పయితే తనపై కేసు పెట్టుకోవచ్చని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కరీంనగర్‌కు ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ సమస్యకు బీఆర్ఎస్సే మొదటి దోషి అని పేర్కొన్న సంజయ్, కేంద్రం నుంచి రూ.50 కోట్ల నిధులు, చెత్త బయో మైనింగ్ కోసం రూ.18 కోట్లు తీసుకొచ్చినప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలం చూపించకుండా సమస్యను లాగుతున్నాయని ఆరోపించారు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. స్మార్ట్ సిటీ నిధులను గతంలో డైవర్ట్ చేసినప్పుడు తానే పార్లమెంట్‌లో నిలదీశానని, ఆ నిధులు అభివృద్ధి పనులకే ఖర్చు అయ్యేలా చేశానన్నారు. కేంద్ర నిధులతోనే కరీంనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. లేకపోతే వరంగల్ మాదిరిగా కరీంనగర్ కూడా వర్షం పడితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు నయాపైసా నిధులు కూడా తీసుకురాలేదని





విమర్శించారు. బీఆర్ఎస్ నేత లపై భూకబ్జా కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, అలాంటి వారే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 11న జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని, అప్పుడు సరికొత్త మాస్టర్ ప్లాన్‌తో కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని బండి సంజయ్ తెలిపారు. 9, 39, 40, 62, 63, 64 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, ఆయా డివిజన్ల బీజేపీ అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానందం, కాసర్ల లక్ష్మీ నర్సవ్వ, పెద్దపల్లి శ్రీలేఖ, దేశ శిల్పా వేదం, గాదె శ్రీలేఖతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాధం

(మొదటి పేజి తరువాయి)

బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందినట్లుగా సమాచారం, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని అంబులెన్స్ లతో సహాయక చర్యలు చేపట్టారు. మృతులు మొగిలిపేట్ గ్రామానికి చెందిన సంపంగి సాయమ్మ(30), పెద్దిరెడ్డి గంగు (45), రొడ్డ వైష్ణవి (16), మంగళరాపు లలిత(42) గా గుర్తించారు. తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను మెట్‌పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి, పరిస్థితి విషమించిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల, నిజామాబాద్ కు తరలించారు. వ్యవసాయ పనులకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తిరిగి రాని లోకాలకు వెళ్లడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



## మండల విద్యాధికారిచే తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ మండల విద్యాధికారి రామయ్య చేతుల మీదుగా నేడు ఎమ్మార్సీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామయ్య మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల యొక్క సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సత్వరమే పరిష్కరించగలరని హామీ ఇచ్చినారు అదే విధంగా పాఠశాలల బలోపేతానికి సంఘం చేయూతనిందించాలని కోరినారు. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కేవలం విద్యా బోధన మాత్రమే కాకుండా విద్యార్థులలో చిన్నప్పటినుండే దేశభక్తి జాతీయ భావన కల్పించే విధంగా పనిచేస్తుందని తెలిపినారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల శ్రద్ధ చూపాలని సత్వరమే పి ఆర్ సి కమిటీ ఇచ్చే నివేదికను తెప్పించుకొని పిఆర్సి అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నియామకాలను సత్వరమే చేపట్టి ప్రాథమిక పాఠశాలల బలోపేతం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ లతో పాటుగా శ్రీధర్, మహేష్, నరేందర్, లక్ష్మీనారాయణ, విజయపాల్ రెడ్డి, మధు,తిరుపతి, కిరణ్, శ్రీలత, శిరీష, జ్యోతిలక్ష్మి, ప్రసన్న, అనిత, సుప్రియ, అర్షియానాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**

బ్రెయిన్ లో బ్లెడ్ స్లాట్ వ్యాధి తో బాధపడుతూ చికిత్స పొందుతున్న హుజురాబాద్ మండలం కనకులగిద్ద గ్రామానికి చెందిన కొత్తూరి సువర్ణ - జీవన్ కుమార్ కుటుంబానికి మంగళవారం హుజురాబాద్ బిసి జేఏసి, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ... పేద కుటుంబానికి చెందిన కొత్తూరు జీవన్ కుమార్ లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి తన భార్య అనారోగ్యాన్ని బాగు చేయడం కోసం ఖర్చు చేశాడని అన్నారు. ఇంకా ఆమె కోలుకోక పోవడంతో విషయశీ తెలుసుకున్న తాము ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. సువర్ణ కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు, సంఘ సేవకులు సహృదయంతో ముందుకు రావాలని 9492300284 సెల్ నెంబర్ కు విరాళాలు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం అధ్యక్షులు వన్నాల శివాజీ, గౌరిశెట్టి మధురమ్మ, ట్రస్ట్ నిర్వాహకులు గౌరిశెట్టి జగదీశ్వర్, బిసి జేఏసి అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, తాళ్లపల్లి అమరేందర్, పల్లె సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విప్**

**సూర్య, వేములవాడ**



మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడలో నేను ఎమ్మెల్యేగా ఉన్నాను, పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించరని,ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు.రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని, ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.50 ఏళ్ల రాజన్న భక్తులు, పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు, వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న, నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీ గడువు లోగా పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లుల యజమానులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2024-25 ఖరీఫ్ సీజన్, 2024-25 రబీ సీజన్‌కు మిల్లుల వారీగా వారికి కేటాయించిన ధాన్యం, డెలివరీ చేయకుండా పెండింగ్ లో ఉన్న ధాన్యం వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు.రైస్ మిల్లుల వారీగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గడువులోగా పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు నిబంధనల ప్రకారం సీఎంఆర్‌ను సమయానికి డెలివరీ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 16-02-2026 చివరి తేదీ అని, రబీ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 28-02-2026 చివరి తేదీ అని వెల్లడించారు.జిల్లాకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయడం మిల్లర్లు బాధ్యతగా భావించాలని సూచించారు. గత అనుభాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే సీజన్‌లో లక్ష్యాన్ని సమర్థవంతంగా చేరుకునేలా ముందుచూపుతో వ్యవహరించాలని ఆదేశించారు.సమావేశంలో ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి రాధా బాయి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**- భీమేశ్వర ఆలయంలో పూజలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రానున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భీమేశ్వర ప్రధాన ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు. లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన స్టేజీ, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో 1000 రూపాయలు వేద ఆశీర్వచనం,500 రూపాయలు స్పెషల్ కోడె, 300 రూపాయలు స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు.

**- భీమేశ్వర ఆలయంలో పూజలు**

అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పంపిణి

**సూర్య గంభీరావుపేట**



ఉజ్వల యోజన పథకం ద్వారా మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్ నిండు సిలిండర్ రెగ్యులేటర్ పైపు బాండ్లను హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా 60మంది లబ్ధిదారులకు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ, పాలకవర్గంతో పాటు బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్‌తో పాటు బిజెపి నాయకులతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి దారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామాగ్రి అందించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ స్కీమున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డ్ సభ్యులు, మాజి జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్య గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి తోట్ల మల్లేష్, యాదవ్ సీనియర్ నాయకులు పత్తి స్వామి, రాజ్ కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, శ్రావణ్ యాదవ్దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ చారి, ఎల్లం రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

**- జిల్లావ్యాప్తంగా 13,381 బస్తాల ఎరువుల బుకింగ్**

**- జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్‌లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులు యాప్ ద్వారా 13,381 ఎరువుల బస్తాలు బుకింగ్ చేశారని, 9,436 బస్తాలు కొనుగోలు చేశారని వెల్లడించారు. అన్ని చోట్ల రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు పనులను వేగవంతంగా నిర్మాణం చేయాలి

**- ఎంపీడీఓ, సర్పంచ్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపిడివో శ్రీలేఖ, సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ...ఇళ్ల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు.పనులు వేగవంతంగా జరగాలని అన్నారు,ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే అధికారులకు గాని,సర్పంచ్ గాని వెంటనే తెలియజేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు మా పార్టీదే

**- నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**సూర్య, వేములవాడ**



కేసీఆర్ పాలనలో వేములవాడ మున్సిపల్ పరిధిలో సుమారు 300కోట్ల అభివృద్ధి జరిగిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు మా పార్టీకే ఉందని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.మంగళవారం ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో వేములవాడ పట్టణంలో సుమారు 30కోట్ల రూపాయలతో 35ఎకరాలు భూసేకరణ చేసి 90కోట్ల రూపాయలతో గుడిచెరువు సుందరీకరణ చేసి గ్రీనరి కోసం చేయడం జరిగిందన్నారు.అంతే గాకుండా వేములవాడ పట్టణంలో విపరీతమైన తాగునీటి కొరత ఉండడంతో బిఆర్ఎస్ రాష్ట్రం ఏర్పడ్డాక 47కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణంలో ఇంటింటికి 9వేల నల్లా కనెక్షన్‌లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే...అని గుర్తు చేశారు.

## కొదురుపాకలో బస్టాండ్ నిర్మాణం కోసం అర్ఎంకి వినతి

**సూర్య బోయినపల్లి**



గ్రామ ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడుతున్న ప్రధాన సమస్య బస్టాండ్ బస్టాప్. గతవారం కొదురుపాక సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మరియు డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి విన్నవించగా, కరీంనగర్ అర్‌ఎంకి రిఫర్ చేశారు. నేడు అర్ ఏం రాజుని కలిసి మినిస్టర్ ఆదేశా పత్రం ఇచ్చాము. కొదురుపాకలో బస్టాండ్ నిర్మాణం కోసం అలాగే బస్సులు ఆగేలా చూడాలని విజ్ఞప్తి చేశాము. సానుకూలంగా స్పందించిన అర్ ఏం త్వరలోనే గ్రామాన్ని సందర్శించి సమస్య పరిష్కరానికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తెరపాక సుధాకర్, బండి శీను, నాగుల వంశీ, అన్నదాస్ లక్ష్మీనారాయణ, బాలగోని శ్రీనివాస్ బాలగోని అనిల్ పాల్గొన్నారు.

# నేను చేసిన తప్పేంటి?

## - నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా
## - బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయడమేంటి
## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేదన



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నేను చేసిన తప్పేంటి, నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా, బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేయడ మేంటి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జగిత్యాల లోని ఇందిరా భవన్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత కాదా అన్నారు. జగిత్యాలలో 2019 మినహా అన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది అన్నారు. బిఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలం పోరాటం చేసినం.ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డుల్లో కనీసం 40 గెలుపొందుతాం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టిక్కెట్లు ఆశించడం తప్పా అని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు చట్టం కింద నోటీసు ఇవ్వగా స్పీకర్‌కు తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని అఫిడవిట్ ఇచ్చారు అని గుర్తు చేశారు. ఇటీవల ఎమ్మెల్యే సంజయ్ గాంధీ భవన్‌కు రావడంపై నిలదీసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూర్చోబెట్టుకొని మున్సిపల్ ఎన్నికల టికెట్లపై చర్చించడం ఏమిటి క్రమశిక్షణ ఎవరు ఉల్లంఘిస్తున్నారు అని అస హనం వ్యక్తం చేశారు. పదేళ్లు కష్టపడిన కార్య కర్తల తినే కాడి పళ్ళెం లాకెళ్ళితే ఎంత ఆవేదన ఉంటది అన్నారు. మున్సిపల్ అధికారులు ప్రక టిస్తే గానీ ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి అనేది తెలి సేలా లేదన్నారు. దశాబ్ద కాలంగా పార్టీని నమ్ము కున్న కాంగ్రెస్ కార్యకర్తలకు వలసవాదులకు అవకాశ వాదులకు జరుగుతున్న పోటీ ఇది అన్నారు.

# ఉపాధ్యాయులు బాధ్యత యుతంగా పని చేయాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య మెట్‌పల్లి రూరల్**

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు బాధ్యత యుతంగా పని చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్య బోధనను, విద్యార్థుల హాజరు శాతాన్ని, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతులను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి వందశాతం మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాల 3వ తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని విద్యార్థులకు పోషకాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆదేశించారు.



**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బండలింగాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇటుక, కంకర, సిమెంట్ ధరల నియంత్రణపై కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెనుకబడిన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని.అవసరమైతే మేస్త్రి, కూలీలను ఏర్పాటు చేయాలన్నారు. విడ తల వారిగా ఆధార్ లింక్ ఉన్న బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు.ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ నీతా, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ చంద్రశేఖర్, హౌసింగ్ పీడీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# గొలుసు కట్టు వ్యాపారంతో మోసానికి పాల్పడిన నిందితుని అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గొలుసు కట్టు వ్యాపారంతో మోసానికి పాల్పడిన నిందితుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపుకు చెందిన వేముల మల్లికార్జున్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ లోని యు బిట్ లో క్రిప్టో కరెన్సీ ద్వారా పెట్టుబడులు పెడితే అధిక లాబాలు వస్తాయని నమ్మబలికి పట్టణంలోని అంగడి బజార్ కు చెందిన కటకం చంద్రశేఖర్ వద్ద నుండి దశల వారీగా రూ 20 లక్షలు తీసుకున్నాడు. నిందితుడు వేముల మల్లికార్జున్ ఈ గోలుసుకట్టు వ్యాపారం





లో తన పై లెవెల్‌లో ఉన్న జగిత్యాలకు చెందిన పిల్లి కిషన్, జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ కు చెందిన శివగంగా, యూపికి చెందిన యుబిట్ కంపెనీ మేనేజర్ బ్రిజ్ మోహన్, సంజయ్ గుప్తా, వాగేష్ అనే వ్యక్తులు ద్వారా కంపెనీ నడిపిస్తారని చెప్పి వారి ద్వార అమాయక జనాలకి దాదాపు 2000 మంది వరకు మల్టీ లెవెల్ మార్కెటింగ్ గొలుసుకట్టు వ్యాపారంలో యు బిట్ లో డబ్బులు పెట్టుబడి పెట్టాలని మాయ మాటలు చెప్పి అదిక లాభాలు వస్తాయని ఆశ చెప్పి ఇంకా ఇందులో పై లెవెల్ కి వెళ్తే విదేశీ టూర్స్ ఉంటాయని చెప్పి మోసం చేశారు. వారికి తిరిగి డబ్బులు రావడంలేదని అడిగితే తప్పుడు సమాధానాలు చెబుతూ తప్పించుకు తిరుగుతున్నారని మమ్మల్ని మోసం చేసినారని బాధితుడు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 6 గురు నిందితులపై కేసు నమోదు చేసి వేముల మల్లికార్జున్‌ను అరెస్ట్ చేశామన్నారు. వారి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఉన్నారు.

## మంత్రి అడ్లూరికి దుబ్బ రాజేశ్వర స్వామి బ్రహోత్సవాలకు ఆహ్వానం

**- ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు**

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా సారం గాపూర్ మండలం లోని పెంబట్ల – కోనాపూర్ లో జరుగ నున్న శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి వార్షిక బ్రహోత్సవాలకు హాజరుకావాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆలయ కమిటి సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ను అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 13వ తేది నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తుమని బ్రహ్మోత్సవాలకు తప్పకుండ హాజరు కావాలని మంత్రినీ కమిటి సభ్యులు కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యా లు కల్పించాలని మంత్రి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు

**సూర్య జగిత్యాల అర్బన్**



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ యల్ రమణ, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ బి ఆర్ యస్ అధ్యక్షునిగా ఆయిల్నేని వెంకటేశ్వర్ రావును నియమించినట్లు జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరిం చిన వారికి వెంకటేశ్వర్ రావు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

**సూర్య రాయికల్**



భీమన్న జాతర సందర్భంగా రాయికల్ లో సంఘమిత్ర (శివాజీ రెడ్డి) యూత్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో సంఘమిత్ర (శివాజీ రెడ్డి) యూత్ జట్టు ప్రథమ స్థానాన్ని సాధించి రూ.5016 నగదు బహుమతిని గెలుచుకుంది.రెండో స్థానంలో టి.ఆర్.బి యూత్ జట్టు నిలిచి రూ.3016 నగదు బహుమతిని పొందింది. యువత క్రీడల్లో ముందుకు రావాలని, ఇలాంటి పోటీలు శారీరక దృఢత్వం తో పాటు, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.కబడ్డీ పోటీలను పీఈటీలు బందెల శ్రీనివాస్,ఆకు రాజేందర్,తాటిపాముల శ్యామ్ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్, సంఘమిత్ర రైతు సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు తురుగ శ్రీధర్ రెడ్డి,పాలడుగు అనిల్,పాలడుగు విజయ్,విక్కీ,గంగారెడ్డి,సంతోష్, సురేష్,నాగరాజు,సుధర్శన్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 4 ఫిబ్రవరి 2026 5


# మిషన్ పదవ తరగతి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

## - ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు 'మిషన్ 10వ తరగతి' దోహదం



**సూర్య-ఎలిగేడు**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ (కరీంనగర్ బ్రాంచ్) ఆధ్వర్యంలో చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ పిట్టల శివకుమార్ కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయమని అన్నారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానానికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ. 1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్, DO's సాగర్ రావు, బుచ్చా రావు, బైరి రవి, శ్రీనివాస్, ఎంప్లాయిస్ జాతరగొండ హరీష్, మెండె హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మెల్యే



**సూర్య-ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుండి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, 13న స్వామివారి కళ్యాణం, 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రూపొందించిన వాల్ పోస్టర్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తమ స్వగృహంలో దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద శైవ క్షేత్రాల్లో ఒకటైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి పక్క ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, ఈవో సదయ్య, డైరెక్టర్లు జంగం కొమురయ్య, కోదాటి మనోహర్ రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, తీర్థాల రాజారాం, ఈరవేన రవికుమార్, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంట రమేష్, సామల యమున, ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ ధూపం వీరభద్రయ్య, అర్చకులు అభిషేక్, జూనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, భక్త బృందం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమతో చదవండి... నగదు పొందండి...

## - ప్రభుత్వ విద్యార్థులకు ఏసీపీ పిలుపు - గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రమతో చదివి నగదు పొందాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' అను పోస్టర్‌ను గోదావరిఖని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏసీపీ మడత రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండో స్థానానికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, 119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ. 1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది.. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఓలు కొట్టే భూమయ్య, అమ్ముల రమేష్, ఎస్ఓలు గుమ్మడి శ్రీనివాస్, జబ్బర్ ఖాన్, సిబ్బంది అప్పల సాగర్, కుత్యం సతీష్, సాధనాల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10 వరకు ప్లంబర్ కోర్సు గడువు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఫిబ్రవరి 10 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎస్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్, ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. క్రిస్టియన్ / రోమన్ కాథలిక్ / ఆంగ్లో-ఇండియన్, సంబంధిత తహసిల్దార్ గారి ద్వారా జారీ చేయబడిన బిసి-సి కుల ధృవీకరణ పత్రము తప్పని సరిగా జత చేయాలని లేదా బాప్టిస్మ్ సర్టిఫికేట్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ రు. 10/-ల బాండ్ పేపర్‌తో తప్పనిసరిగా ఇవ్వాలని, అభ్యర్థుల వయసు 18 నుండి 45 లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుదారుల తల్లి తండ్రుల సంవత్సర ఆదాయం రూరల్‌లో రూ. 1,50,000/- లక్షలు, అర్బన్ లో 2 లక్షలకు మించ కూడదని, 7వ తరగతి చదివి ఉండాలని, ఆధార్ కార్డు / వోటర్ ఐ.డి. కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్నవారు అర్హులు కారని అన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 10 సాయంత్రం ఐదు గంటల లోపు కలెక్టరేట్ లోని ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 232 నందు గల మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**



**సూర్య-సుల్తానాబాద్**

శ్రీలక్ష్మి నంబులాద్రి స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని దేవునిపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి నంబులాద్రి స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు చేసారు. స్వామి వారి కృపా కటాక్షాలతో పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దూసుకు వెళ్తోందని ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# నేటి నుండి నిర్వహించే సర్పంచుల శిక్షణ తరగతులు రద్దు

**సూర్య జూలపల్లి**

ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులకు నేటినుంచి నిర్వహించనున్న శిక్షణ తరగతులు (రెండవ విడత) జూలపల్లి(13), ధర్మారం(29), మంథని(35), అంతర్గాం(15), ఎలిగేడు(12), రామగిరి(15), ముత్తారం(15) సర్పంచ్‌లకు శిక్షణ రద్దు చేశారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న కారణంగా శిక్షణ తరగతులు నిర్వహించే బోధన అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నందువల్ల ఫిబ్రవరి 13 తర్వాత శిక్షణా తరగతులు ఉంటాయని తదుపరి సమాచారం అందిస్తామని "సూర్య దినపత్రిక"తో డిఎల్‌పిఓ దేవకీదేవి తెలిపారు.

# సోలార్ ప్లాంట్ పనులు అడ్డుకున్న ముల్కలపల్లి వాసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ ప్రాంతంలో నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ పనులను మంగళవారం ముల్కలపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం తమకు 30 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిలో సోలార్ ప్లాంట్ వేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి చదును చేస్తున్న ట్రాక్టర్లను వెనుకకు పంపించారు. ఈ ప్రాంతానికి జీఎం సుంకర మధుసూదన్ ఆదేశాలతో ఆర్జీ-3 ఈఅండ్ఎం ఎజిఎం వివి సుధాకర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్, ఎస్ఈ బూస శ్రీనాథ్ అక్కడికి చేరుకున్నా రు. కాగా పనులు నిలిపివేశారు. జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, దళిత నాయకులు కుక్క రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్.&.ఆర్ ప్యాకేజీ రీసర్వే చేయించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్‌లో ఆర్.&.ఆర్ ప్యాకేజీ లిస్ట్‌లో పేర్లు మిస్ అయిన వారి కొరకు రీ-సర్వే చేయాలని మంథని ఆర్.డి.ఓ కాసబోయిన సురేష్‌కి సర్పంచ్ కొండ మంజుల-శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఆర్.&.ఆర్ ప్యాకేజీ లిస్ట్ రీ-సర్వే చేయించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు రామగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో వారసంత ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో వారసంతను సర్పంచ్ పోలుదాసరి వనిత సాయి కుమార్ ప్రారంభించారు. గ్రామస్తులు వారసంతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కమాన్ పూర్ మండలం ఎంపీఓ సౌమ్య, వార్డు సభ్యులు ఇరు గురాల రాజు, ఇరుగురాల జీవనజ్యోతి, సాగర్ల రమ, బొల్లంపల్లి సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం రోడ్డెక్కిన వివాహిత

## - పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యయత్నం

**సూర్య, హుజురాబాద్**

కట్టుకున్న భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని ఒక గృహిణి పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై ఆందోళన చేసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడదంతో హుజురాబాద్ పట్టణంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రక్షణ కల్పించాల్సిన పోలీసులే తమను బెదిరిస్తున్నారంటూ సదరు మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాన రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. జనగామ జిల్లా జాఫర్ ఘుడ్ మండలం తీగారం గ్రామానికి చెందిన గంద్రకోట జంపయ్య, మహాలక్ష్మి దంపతుల కుమార్తె శ్రావణి కి, హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుంచెం అరవింద్‌తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే గత కొంతకాలంగా భర్త అరవింద్ తనను కాపురానికి తీసుకెళ్లడం లేదని, అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. గతంలోనే హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో భర్తపై వరకట్న వేధింపుల కేసు నమోదైనట్లు సమాచారం. మంగళవారం ఉదయం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్న శ్రావణీ, తన సమస్యను పరిష్కరించాలని పోలీసులను కోరింది. అక్కడ అధికారుల



నుంచి సరైన స్పందన లభించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె వెంట తెచ్చుకున్న డీజిల్‌ను ఒంటిపై పోసుకుని జమ్మికుంట రహదారిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి యత్నించింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆమెను అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. అయితే స్టేషన్‌లో తనకు న్యాయం చేస్తారని భావిస్తే, అందుకు భిన్నంగా పోలీసులు తన కుటుంబ సభ్యుల పైనే ఎదురు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని శ్రావణి ని ఆరోపించింది. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆమె తన తల్లిదండ్రులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద వరంగల్ – కరీంనగర్ ప్రధాన రహదారిపై పడుకొని రాస్తారోకో నిర్వహించారు. పెద్దల సమక్షంలో విడాకులు తీసుకుంటామని చెప్పి, ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వకుండా తనను మోసం చేస్తున్నారని బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. భర్త కాపురానికి తీసుకెళ్లే వరకు లేదా పోలీసుల నుంచి స్పష్టమైన హామీ లభించే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని ఆమె భీష్మించుకు కూర్చుంది. బాధితురాలి ఆందోళన సుమారు అరగంటకు పైగా కొనసాగడంతో వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బాధితురాలికి మద్దతుగా స్థానికులు కూడా చేరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చివరికి పోలీసులు మరోసారి జోక్యం చేసుకుని బాధితురాలిని, ఆమె కుటుంబ సభ్యులను స్టేషన్‌కు తరలించి, ట్రాఫిక్ పునరుద్ధరించారు. ఉన్నతాధికారులు బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

## - ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందిస్తామని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధి హామీ నిధులు రూ. 8లక్షలతో నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలలో డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు,పాఠశాలల బలోపేతం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని కొత్త పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తామని



హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు సహకరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, స్థానిక సర్పంచ్ దూలం కల్యాణ్, తాసిల్దార్ అంబటి రజిత, ఎండిఓ దామ్ రాము, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్,ఉప సర్పంచ్ తిరుపతి,సాగి అజయ్ రావు, దూలం శ్రీనివాస్, దూలం అంజయ్య,బుర్ర గంగన్న మరియు నాయకులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ మున్సిపాలిటీలో 143 మంది పోటీ

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 11న హుజురాబాద్ మున్సిపాలిటీలో జరిగే రెండవ సాధారణ ఎన్నికల్లో 33 మంది ఉపసంహరణ చేసుకున్న తర్వాత 143 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల సహాయ అధికారి సయ్యద్ ముసబ్ అహ్మద్ తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి, ఇతర రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 143 మంది పోటీ పడుతున్నట్లు, వారికి గుర్తులు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

**- కాంగ్రెస్ అభ్యర్థులు...**

మ్యాకల స్వరూప, ఫర్వీన్ సుల్తానా, రావుల ప్రభాకర్, బత్తుల ఉపేంద్ర, సొల్లు సునీత, సొల్లు దశరథం, మీడిగేరి వినీత, గూడూరి అంజలి, ఇల్లందుల సమ్మయ్య, జున్నోజు భాస్కర్, జూపాక సంపత్, సందమల్ల పుణ్య, వజ్జేపల్లి వెంకటేశ్వర్లు, బానోతు వెంకటస్వామి, బండ వెన్నెల, మొహమ్మద్ ఖాలిక్, జమలాపురం రాణి, పంజాల సతీష్ కుమార్, చింత నిర్మల, గుర్రం హరిబాబు,




వద్లూరి శ్రీలేఖ, మోతే శారద, నాంపల్లి శ్రీనివాస్, మండ శ్రీలత, పుల్లూరి శ్రీకాంత్, కోయల్ కార్ భారతి, తాళ్లపల్లి రమేష్, బొరగాల మొగిలి, రోశీటాల సుహాసినిలు

**- బిఆర్ఎస్ అభ్యర్థులు...**

గుంటి వెంకటమ్మ, సంమ్రిన్, గఫార్, గందె శ్రీనివాస్, ప్రతాప తిరుమల్, కొత్తూరి మమత, బండ సింధుజ, బండ నరేష్, గూండా అనూష, ఇల్లందుల మౌనిక, మోరే అన్నపూర్ణ, కొలిపాక అజయ్, వర్దినేని రవీందర్ రావు, కొండ్ర జీవిత, కేశబోయిన స్వామి, బర్మావత్ యాదగిరి, మారేపల్లి సుశీల, బాబా, షరీఫోద్దీన్, ప్రతాప మంజుల, అపరాజ ముత్యం రాజు, కొయ్యడ శ్రీదేవి, వేముల గోవర్ధన్, తలకొక్కుల సుశీల, ములుగు సృజన కుమారి, కేశబోయిన ఓదెలు, వెన్నంపల్లి లావణ్య, కేసిరెడ్డి లావణ్య, తాళ్లపల్లి రజిత, దాసి కుమారస్వామి, ముక్క రమేష్, పుల్లూరి శారదలు

**- బిజెపి అభ్యర్థులు...**

మధిర కోమల, దున్నపోతుల ఎల్లమ్మ, తిప్పబత్తిని రాజు, అంకతి రత్తమ్మ, బసుమల్ల స్రవంతి, ఎర్ర వరప్రసాద్ ఇల్లందుల ప్రణీత్, యాల రమ, మొలుగురి రాజు, కొలుగూరి సుమలత, గోవిందుల భాస్కర్, కే. శ్రీధర్, కొలుగూరి శిరీష, గంట సంపత్, కుతాడి కుమారస్వామి, బొడిగె రాధ, యాంసాని శశిధర్, కొలిపాక స్నేహలత, మోటపోతుల రాకేష్, దామెర అనూష, పంజాల మనోజ్, సబ్బని మాధవి, కాళిదాస్ లక్ష్మీ, దుర్గ మాసాడి, ముత్యంరావు, కొండ ప్రశాంతి, భువనగిరి ప్రవీణ్, తాళ్లపల్లి దేవేంద్ర, రాధాస్వామి, గంగిశెట్టి ప్రభాకర్, ఎర్ర వసంతలు అభ్యర్థులుగా ఎంపికయ్యారు.

# జెపి బీఫాంలు అభ్యర్థులకు అందజేత

## - అంజన్న సాక్షిగా పార్టీ మారనని ప్రమాణం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీలో బిజెపి తరఫున పోటీ చేసే 30 మంది అభ్యర్థులకు బీఫాం లు మంగళవారం బిజెపి అగ్ర నాయకులు అందించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటీమీద ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బీఫాశీ లు పోటీదారులకు అందించారు. బీఫాశీ లు అందుకునే ముందు ప్రతి అభ్యర్థి “మేము గెలిచినా, ఓడినా... ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారము” అని ఆంజనేయస్వామి సాక్షిగా ప్రమాణం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల సంస్కృతి పెరిగిపోతున్న తరుణంలో అభ్యర్థుల నుంచి ఇలా ప్రమాణ పూర్వక హామీ తీసుకోవడం చర్చనీయాంశమైంది.పార్టీ పట్ల విధేయతగా ఉండే వారికే ప్రాధాన్యత ఉంటుందని నాయకత్వం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వైద్య సేవలు పటిష్టం

## - ఎంఓ శ్రావణి

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రజలకు నిరం తర వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారి శ్రావణి వైద్య సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం శంకరపట్నం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 27 గ్రామపంచాయతీలకు చెందిన వైద్య సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆమె సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేసి సేవల నాణ్యతను పెంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా దృష్టి పెట్టాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో మునిపల్లి ఫణిత చేరిక

**సూర్య కరీంనగర్**



ప్రముఖ సామాజిక కార్యకర్త, సమాజ సేవకురాలు మునిపల్లి ఫణిత కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని, ఆమెకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.మంగళవారం కరీంనగర్లోని 9వ డివిజన్‌కు చెందిన మునిపల్లి ఫణిత, వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్యానెల్ తరఫున ఫణిత భారీ మెజార్టీతో గెలవడం ఆమెకు ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనమని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఆమె కీలకంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫణిత మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల నర్మదా, నర్సన్న పడిశెట్టి, భూమయ్య, నాయకులు పన్యాల శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీలకు బధిర విద్యార్థులను సిద్ధం చేయండి

## జిల్లా యంత్రాంగం తరపున సహకరిస్తాం - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - "ఆలిండియా ఓవరాల్ ఛాంపియన్" సాధించిన బధిర విద్యార్థులకు అభినందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయాలని,అందుకు గల అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గత నెల 29 నుండి ఈనెల 1 వరకు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో "ది సైలెంట్ ఒలంపియాడ్-2026" పేరుతో ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఆల్ ఇండియా ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. మొత్తం 28 మంది బంగారు,వెండి,రజత పతకాలు సాధించారు.



ఈ సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ చాటారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లోనూ ఈ విద్యార్థులు పాల్గొనేందుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ బధిర విద్యార్థులు రాణించేందుకు సంసిద్ధం చేయాలని, మరింత శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.కమల ఉదయ కుమారి, ఉపాధ్యాయులు జే.తులసీరామ్, కె.శ్రీనివాస్ ఎన్.సుజాత, బి.అఖిల్, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై బర్త్‌డే పార్టీ

## - తల్వార్‌తో హంగామా - యువకులపై దాడి - 9 మంది అరెస్ట్

**సూర్య కరీంనగర్**

నడి రోడ్డుపై బర్త్‌డే పార్టీ నిర్వహిస్తూ, కారుపైకి ఎక్కి తల్వార్‌తో కేక్ కట్ చేసి హంగామా చేసిన రౌడీ బ్యాచ్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ యువకులపై దాడి చేసి డబ్బులు, మొబైల్ ఫోన్లు లాక్కున్న ఘటనకు సంబంధించి మొత్తం 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి హనుమాన్ నగర్‌లో జనవరి 31 అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఓ మైనర్‌కు సంబంధించిన బర్త్‌డే పార్టీని నడి రోడ్డుపై నిర్వహించారు. కారుపైకి ఎక్కి తల్వార్‌తో కేక్ కట్ చేయడంతో పాటు బాణాసంచా కాలుస్తూ



స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు.అదే సమయంలో రేకుర్తిలోని సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన టెంట్లను వాహనంలో తరలిస్తున్న డి.యుగంధర్, చరణ్‌లు అక్కడికి చేరుకున్నారు. టెంట్ హౌజ్ వద్ద వాహనంలోని సామగ్రిని దింపుతుండగా బర్త్‌డే బ్యాచ్ వీరిపై బూతులు తిడుతూ చరణ్‌పై దాడికి పాల్పడింది. పరిస్థితిని అదుపు చేయబోయిన యుగంధర్‌పై కర్రలు, బండలతో విచక్షణారహితంగా దాడి చేశారు.అంతేకాకుండా డబ్బులు ఇవ్వాలని బెదిరించి చరణ్ వద్ద ఉన్న రూ.2,000 నగదు మరియు మొబైల్ ఫోన్ లాక్కొన్నారు. యుగంధర్ మొబైల్ ఫోన్‌ను నేలకేసి కొట్టి ధ్వంసం చేశారు. ఈ ఘటనలో రెండు మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.40,000 ఉంటుందని బాధితులు తెలిపారు.స్థానికులు జోక్యం చేసుకుని దాడి చేసిన వారిని చెదరగొట్టి బాధితులను ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.ఈ కేసులో వాలకుంట్ల అజయ్, ముక్కెర విఘ్నేష్, గుంజ రంజిత్ అనే ముగ్గురు మేజర్లను అరెస్ట్ చేయగా, మిగిలిన ఆరుగురు మైనర్లుగా ఉన్నారని సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కరీంనగర్ వన్ టౌన్ పోలీసుల చొరవ

## - బాధితురాలికి చేరిన బంగారు ఆభరణాలు, నగదు - ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు

**సూర్య కరీంనగర్**

అజాగ్రత్త వల్ల పోగొట్టుకున్న సొత్తును సీసీ కెమెరాల సాయంతో ట్రేస్ చేసి, నిజాయితీ గల ఆటో డ్రైవర్ ద్వారా బాధితురాలికి అందజేసి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి (55) అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కరీంనగర్ చేరుకున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పొరపాటున పోగొట్టుకున్నారు. పర్సు కనిపించకపోవడంతో కంగుతిన్న బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు.ఫిర్యాదు అందుకున్న



పోలీసులు వెంటనే రంగంలోకి దిగి బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు, విచారణలో అతను భగత్ నగర్‌కు చెందిన కోలపూరి జగన్‌గా గుర్తించి అతనిని సంప్రదించారు.పోలీసులు సంప్రదించగానే జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అందులో ఉన్న తులంన్నర బంగారు రింగు,మూడు బంగారు గుండ్లు 750 రూపాయల నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు.మంగళవారం వన్ టౌన్ ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో బస్టాండ్ అవుట్ పోస్ట్ వద్ద బాధితురాలు బొజ్జ లక్ష్మికి సదరు సొత్తును అందజేశారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దక్కడంతో బాధితురాలు పోలీసులకు మరియు ఆటో డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.

# ఎమ్మెల్యే ఇంటింట ప్రచారం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పురపాలక సంఘ ఎన్నికలలో భాగంగా 1, 2 వ వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వడ్లూరి సరిత, కొట్టె సునీత



తరపున తొగరి మామిడికుంటలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేయించిన సర్పంచ్

**సూర్య గంగాధర**

రంగారావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కొన్ని ఏళ్ల నుంచి పరిశుభ్రం చేయకపోవడం చేత, ట్యాంక్ లో ఒక పీట్ వరకు బురద చేరిందని శుభ్రం చేయించానని గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య



తెలిపారు. అపరిశుభ్రంగా ఉన్న వాటర్ ట్యాంక్ పైపులు మొత్తము మూసుకుపోయాయన్నారు. పైపుల ద్వారా బురద నీరు దుర్గంధము వెదజల్లిందని అన్నారు. దానిని పూర్తిగా పరిశుభ్రం చేసి నీటిని సరఫరా చేయడం జరిగిందాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు జక్కుల ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# తేజస్ నుంచి 30 మందికి డిఫెన్స్ ఉద్యోగాలు

## - నేవీ, ఎస్ఎస్‌సీ జీడీకి ఎంపికైన విద్యార్థులు

## - వివరాలు తెలిపిన చైర్మన్ సిహెచ్ సతీష్ రావు

**సూర్య కరీంనగర్**




మా తేజస్ విద్యాసంస్థ నుంచి మొత్తం 30 మంది విద్యార్థులు డిఫెన్స్ రంగంలో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని చైర్మన్ సిహెచ్ సతీష్ రావు తెలిపారు. వీరిలో 15 మంది విద్యార్థులు ఇండియన్ నేవీ-సీనియర్ సెకండరీ రిక్రూట్స్ (SSR) ఉద్యోగాలకు ఎంపిక కాగా, మరో 15 మంది విద్యార్థులు SSC GD (CISF,BSF, CRPF,Assam Rifles) ఉద్యోగాలకు ఎంపికయ్యారని వెల్లడించారు.ఎంపికైన విద్యార్థులందరూ ఫిబ్రవరి నెలలో సంబంధిత ట్రైనింగ్ సెంటర్లలో రిపోర్ట్ చేయాల్సి ఉందని తెలిపారు. వరుసగా తేజస్ నుంచి విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధిస్తుండడం ఆనందంగా ఉందన్నారు.2026-27 విద్యాసంవత్సరం నుంచి అమ్మాయిలకు కూడా డిఫెన్స్ కోచింగ్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే IIT-JEE, చీజుజు వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించే లక్ష్యంతో "ELAVATE" అనే ప్రత్యేక ప్రోగ్రామ్‌ను ప్రారంభించామని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని హైదరా బాద్ శ్రీ చైతన్య-Infinity Learnతో భాగస్వామ్యంగా నిర్వహిస్తున్నామని, శ్రీ చైతన్య హైదరాబాద్ ఫ్యాకల్టీతో రెండు షెడ్యూల్ క్లాసులు,స్టడీ అవర్స్, రెగ్యులర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చైర్మన్ సిహెచ్ సతీష్ రావు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె కనుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అట్టి విష



యాన్ని తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మూడో వార్డు మెంబర్ కర్రె నాని యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందజేసి సహృదయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్త రాజేష్, కొమురె శ్రీనివాస్, రాయనవేని సమ్మయ్య, కర్రె శ్రీనివాస్, కర్రె వెంకటస్వామి, రాయనవేణి తిరుపతి, దూలం సురేష్, దూలం సదయ్య, పూదరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ACLB కార్యాలయంలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (GHMs), LFL ప్రధానోపాధ్యాయులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఈ. నవీన్ నికోలస్ జారీ చేసిన ప్రశంసా పత్రాలను ACLB, జిల్లా విద్యాశాఖాధికారి (DEO), కరీంనగర్ అందజేశారు.విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన సేవలను అధికారులు కొనియాడారు. కార్యక్రమంలో ఏ.డి. మాధవి, డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిలుకురి శ్రీనివాస్ తో పాటు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా అదనపు పాలనాధికారి డా.అశ్వినీ తానాజీ వాక్డడే ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.

# అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్ స్వాధీనం

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం చొక్కారావు పల్లి గ్రామానికి చెందిన బిక్కవాగు నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను గన్నేరువరం గ్రామానికి తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గన్నేరువరం వద్ద వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు




ఎస్సై తెలిపారు. ఈ ఘటనలో ట్రాక్టర్‌ను నడిపిన బత్తిని రమేష్ (గన్నేరువరం), వాహన యజమాని బత్తిని చంద్రశేఖర్ (గన్నేరువరం) లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి. దీర్ఘకాలంపాటు ఆదాయం.

**- పంట సాగులో జిల్లా మరింత ముందడుగు. - ఒకే రోజులో 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్.**

**- రైతులు ముందుకు రావాలి. - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**- వల్లంపట్ల లో మెగా ప్లాంటేషన్ లో పాల్గొన్న ఇంచార్జి కలెక్టర్.**

**సూర్య,ఇల్లంతకుంట**

ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లావ్యాప్తంగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్, ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు,మార్కెటింగ్ సదుపాయాలు, భవిష్యత్‌లో వచ్చే ఆదాయం, తదితర అంశాలపై వివరించారు. మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం 32 మంది రైతుల ద్వారా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. ఆయిల్ పామ్ పంట సాగు ఆవశ్యకతను, అధిక దిగుబడి, లాభాలను తెలుసుకుని ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులను ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ఇక్కడి రైతులు తీసుకున్న నిర్ణయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని, మీ అనుభవాలను పక్క గ్రామాల రైతులతో పంచుకుని ఆయిల్ పామ్ పంట సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన



కల్పించాలని కోరారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తితో ముందుకు రావాలని, ఈ పంట అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి, ఆదాయం వస్తుందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు పీఏసీఎస్ లకు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఏఓలకు, ఏఈవోలకు లక్ష్యం కేటాయించామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాగం ఆద్వర్యంలో జిల్లా కేంద్రం, వివిధ ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగుతో లాభాలు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు వివరిస్తూ.. కరపత్రాలు సిద్ధం చేసి పంపిణీ చేయించామని, బోయినపల్లి మండలంలో ఇప్పటికే సాగు చేసిన రైతులతో సమావేశాల్లో మాట్లాడించి.. అవగాహన కల్పించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటకు మన జిల్లా నుంచి గత నెల 19వ తేదీన ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు సుమారు 50 మంది రైతులను పంపించామని, సందర్శన అనంతరం ఆ రైతులు సాగుపై సంతృప్తి వ్యక్తం చేయడం తోపాటు ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో గత సంవత్సరం జూలై నుంచి ఇప్పటి దాకా 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు ఆయిల్ పామ్ పంటను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కో టన్నుకు రూ.20,456 మద్దతు ధర ప్రస్తుతం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు తక్కువ ఉంటుందని తెలిపారు. పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, పర్యావరణ సమస్యలతో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వల్లంపట్ల గ్రామంలో 2022 సంవత్సరంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి పంటను సాగు చేస్తున్న తీరును ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతును అడిగి సాగు వివరాలను ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ ఫారూక్,మండల వ్యవసాయ అధికారి,ఏఇఓ, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

**- వినూత్నంగా ఆవిష్కరించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల



స్థాయి ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగినా అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మంచి విషయమని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కోతుల సమస్య-పరిష్కారం వంటి ఎన్నో ఆవిష్కరణలను ఈ విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా రూపొందించారని తెలిపారు. జిల్లాలోని 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని తెలిపారు.విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించేందుకు, మరిన్ని సైన్స్ ఆవిష్కరణలు రూపొందించేందుకు కరీంనగర్లో జిల్లా సైన్స్ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు అక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు వినియోగ వస్తువులుగా మారి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, యూనిసెఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరిజాశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ - ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ**

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి నమ్మకం తో వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం పట్టణ సామాజిక ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు.వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.



# బాగా చదవండి బహుమతులు గెలుచుకోండి

**- పోస్టర్ ఆవిష్కరణ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**




తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి నగదు బహుతులు సాధించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రతిభావంతులైన విద్యార్థులకు అందించే నగదు బహుమతి పోస్టర్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్యూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సాహించడానికి రూ. 2.2 కోట్ల నగదు బహుమతి అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నగదు బహుమతి సాధించే విధంగా ర్యాంకులు సాధించాలని మంత్రి విద్యార్థులకు పిలుపునిచ్చారు.రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ పొందిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లోని ప్రతి నియోజకవర్గ టాపర్కు రూ. లక్ష, రాష్ట్రంలోని 612 మండలాలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు రూ. 10వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు.



# ఆరు నెలల్లో కాంగ్రెస్‌లో కొట్లాటలు తథ్యం

**- కరీంనగర్ అభివృద్ధికి కేంద్రంతో కొట్లాడి నిధులు తెచ్చాం**

**- మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్**

రానున్న ఆరు నెలల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో మంత్రులు, నాయకుల మధ్య కొట్లాటలు తప్పవని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి కారు జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తాను ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చానని, ఏడు సంవత్సరాల ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌కు రూపాయి కూడా తెచ్చలేదని విమర్శించారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రేకుర్తి 20వ వార్డు, కిసాన్ నగర్ 28వ వార్డుల్లో వినోద్ కుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, 28వ వార్డు అభ్యర్థి, ప్రస్తుత కార్పొరేటర్ కుర్ర తిరుపతి, మాజీ కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్, 20వ వార్డు అభ్యర్థి ఏదుల్ల రాజశేఖర్ పాల్గొన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీలు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం రాత్రి హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఎండి. జలాలుద్దీన్ అక్బర్, ఎస్.ఎస్. టిమ్ ఎం. శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బోర్లు బాగు చేయించరూ..?

## - పట్టించుకునే నాధుడే కరువు - మహాత్మా నగర్‌లో తాగునీటి ఇబ్బందులు



**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో బోరు బావుల పంపులు పనిచేయక మూలన పడ్డాయి. బోరు పంపులు రిపేర్ కాకపోవడంతో నీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు వాపోతున్నారు. వెంటనే బోరు బావులను మరమ్మతులు చేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# 8వ వార్డులో క్రాంతి కుమార్ ప్రభంజనం

## - వేములవాడలో బిఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు

**సూర్య, వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణం లోని 8వ వార్డులో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి,యువ న్యాయవాది కందుల క్రాంతి కుమార్ ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం అన్ని పార్టీల అభ్యర్థుల తుది జాబితా పూర్తి కావడంతో వేములవాడలో రాజకీయం వేడెక్కింది. ముఖ్యంగా 8వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్రాంతి కుమార్ కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. సేవకుడిగా వస్తున్న తనను వార్డు కౌన్సిలర్ గా మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశీర్వదిస్తున్నారు.క్రాంతి కుమార్ చిన్న వయసులోనే రాజకీయం జీవితం ప్రారంభించి విద్యార్థి సంఘం నేతగా ఎదిగారు. ఆయన హయాంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేశారు. పేదల పట్ల ఎనలేని మమకారం కలిగిన క్రాంతి కుమార్ న్యాయ విద్యను అభ్యసించి మంచి వ్యక్తిత్వం గల న్యాయవాదిగా పేరు సంపాదించుకున్నారు.ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు.ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో గత మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించి తన సత్తా ఏంటో చూపించుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందిం చిన ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై తాను బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తదనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తూ వారి నాయకత్వంలో కీలక నాయకుడిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ టికెట్ తనకు కేటాయించడంతో బిఆర్ఎస్ అధిష్టానానికి క్రాంతి కుమారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలు,సంక్షేమం, అభివృద్ధిని ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతూ ఆయన సాగిస్తున్న ప్రచారం వార్డులో ప్రభంజనంలా మారింది. గతంలో ఇదే వార్డులో తన సతీమణి శ్రీలత ను కౌన్సిలర్‌గా గెలిపించుకొని వార్డులోని మౌలిక సదుపాయాలు,రహదారులు,పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అనేక రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడిగా క్రాంతి కుమార్



మంచి గుర్తింపు సంపాదించారు. ఆ అభివృద్ధిని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటూ,మరోసారి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా,సమస్య ఏదైనా తక్షణమే స్పందించే వ్యక్తిగా క్రాంతి కుమార్‌కు పేరుంది. ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న క్రేజ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. యువత,మహిళలు, వృద్ధులు అన్న వర్గాల నుంచి స్వచ్ఛందంగా వస్తున్న మద్దతు బీఆర్ఎస్ శిబిరంలో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని క్రాంతి కుమార్ కోరుతున్నారు. "అభివృద్దే నా లక్ష్యం... ప్రజలే నా బలం"అంటూ ఆయన ఇచ్చిన పిలుపు వార్డంతా మార్మోగుతోంది. 8వ వార్డులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న ఈ తరుణంలో అభ్యర్థిగా క్రాంతి కుమార్ విజయం ఖాయమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# టికెట్ల విషయంలో అసలైన కార్యకర్తలకు అన్యాయం

## - కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా.

## - పార్టీకి పనిచేయని వారికి కాంగ్రెస్ టికెట్లు

**సూర్య మెట్‌పల్లి:-**

మున్సిపల్ ఎన్నికల్లో అసలైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు టికెట్ లు ఇవ్వకుండా పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్యాయం చేశాడని పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని. పార్టీ కోసం పనిచేయని వారికి టికెట్లు ఇవ్వడంతో నిరూపితం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కి గత ముప్పై సంవత్సరాలు గా సేవ చేస్తున్నానని. పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తే పార్టీ కి ఎలాంటి సేవ చేయని వారికి టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ కార్యకర్తగా, పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుతూ. గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రతి పక్ష హోదాలో ఉండి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేశానని, ఎన్నోసార్లు అర్ధరాత్రి పూట అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారని పార్టీ కోసం కేసులు కూడా నమోదు అయ్యాయని అన్నారు. పార్టీ కోసం కష్ట పడిన తనను కాదని పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి తన



స్తానంలో పార్టీ బీ ఫామ్ ఇవ్వడం అన్యాయం అని కన్నీటిపర్యంతమయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో ఉండి గతంలో పార్టీ అభ్యర్థుల పై రెబల్ గా పోటీ చేశాడని, మరోసారి జరిగిన ఎన్నికల్లో ఇతర పార్టీ వ్యక్తికి మద్దతు తెలిపాడని ఆరోపించాడు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు తన కష్టాన్ని, పార్టీకి చేసిన సేవను గుర్తించకపోయిన తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల నుండి తప్పుకుంటున్నానని ఖుతుబోద్దీన్ తెలిపాడు.

## శివాజీ విగ్రహ నిర్మాణానికి విరాళం అందజేత

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రంలో ప్రతిష్టించనున్న మరాఠా సామ్రాట్ చత్రపతి వీర శివాజీ మహారాజ్ విగ్రహానికి నిర్మాణానికి 20వేల నగదు విరాళం అందజేశారు.
మండలంలోని నార్సింపేట గ్రామ సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డి 20 వేల రూపాయలను మంగళవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజమణి మల్లారెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. శివాజీ కమిటీ సభ్యులు ఇలాంటి మరెన్నో సేవలు చేయాలని కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్రం...కంచర్ల రవి గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని,తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యా రంగాన్ని కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని బడ్జెట్‌లో చేసిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి 8మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ,రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల విషయంలో వారు నోరు మెదపలేని దయనీయ స్థితిలో ఉన్నారని విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. విద్యారంగ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. విద్యారంగానికి తగిన నిధులు కేటాయించడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులు ,నిధులను వెంటనే మంజూరు చేయాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరెల్లి వినయ్, మహమ్మద్ అమీర్,కుర్ర విష్ణు,సోహెల్,ష?యైబ్ అక్తర్,పల్లపు మని పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల, మున్సిపాలిటీ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్జిఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, శ్రీవాణి,ఆసియా, సరోజ, స్వప్న, వెంకటేష్, మధుకర్, సంపత్, సత్యం, ఇక్బాల్, అజ్జు, రంజిత్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో రైతు నేస్తం కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా సరైన వినియోగం, సహజ వ్యవసాయం, యాసంగి వరి పంటలో పురుగులు--వ్యాధుల యాజమాన్యం, నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులతో శాస్త్రవేత్తలు పరస్పర చర్చ జరిపి రైతుల నుంచి సూచనలు, అభిప్రాయాలు సేకరించారు. జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) శ్రీలత, తేజస్విని, గ్రీష్మ, రాజేష్, సర్పంచులు, ఉపసర్పంచులు, ఆర్ఏడబ్ల్యూఈపీ వ్యవసాయ విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కోటిన్నారా ఖర్చు... వేల రికవరీలు!

## - మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీపై అనేక అనుమానాలు..

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమం పారదర్శకతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. మండలంలోని 24 గ్రామాల్లో సుమారు రూ.7 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులపై తనిఖీలు నిర్వహించామని అధికారులు ప్రకటించినప్పటికీ, గుర్తించిన లోటుపాట్లు కేవలం రూ.70 వేల రికవరీకే పరిమితమవడం ప్రజల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తోంది.




**-కోట్ల పనుల్లో లోపాలు ఇంత తక్కువేనా?**

ఏడున్నర కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో లోపాలు కేవలం వేల రూపాయలకే పరిమితమయ్యాయన్న అధికారుల వివరణ నమ్మశక్యంగా లేదని పలువురు అంటున్నారు. కోట్ల రూపాయల పనుల్లో లోటుపాట్లు గుర్తించడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు కనిపించిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ తనిఖీ నిజంగా లోతైనదేనా? లేక కేవలం లెక్కల సరిపోలికకే పరిమితమైందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**-ప్రజలు లేరు... లెక్కలే మాట్లాడుతున్నాయి**

సామాజిక తనిఖీ అంటే ప్రజల భాగస్వామ్యంతో జరగాల్సిన ప్రక్రియ. కానీ కొడిమ్యాలలో జరిగిన తనిఖీ మాత్రం ప్రజలను పక్కన పెట్టి, కేవలం ఫైళ్లలోని లెక్కలకే పరిమితమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావేదికలో వినిపించిన సమస్యలు పరిష్కార మార్గం చూడకుండానే అధికారుల టేబుళ్ల వరకే పరిమితమయ్యాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రజాస్వామ్యానికే ముప్పు**

ప్రజల భాగస్వామ్యం లేకుండా సాగుతున్న ఈ తరహా సామాజిక తనిఖీలు ప్రజాస్వామ్య స్ఫూర్తినే బలహీనపరుస్తున్నాయని విమర్శకులు అంటున్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసిన పనుల్లో లోపాలు స్వల్పంగా మాత్రమే గుర్తించి, రికవరీలు కూడా వేలల్లోనే ఉండటం ఈ తనిఖీ కేవలం ఒక ఆచారంగా మారిపోయిందన్న ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. ఫలితంగా ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**-ప్రజలకు దూరంగా నిర్వహించిన ప్రజావేదిక**

ప్రతి సంవత్సరం ప్రజల సమక్షంలో నిర్వహించాల్సిన సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని ఈసారి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారుల మధ్యే నిర్వహించడంపై మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ముందే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన అధికారులు, ప్రజలకు దూరంగా సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని పరిమితం చేయడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. బడ్జెట్ కొరత పేరుతో తప్పించుకోవడమేనా? ఈ విషయంపై స్పందించిన స్థానిక ఎంపీడీవో స్వరూప, సమావేశ నిర్వహణకు సరిపడా బడ్జెట్ లేకపోవడంతో ప్రజల సమక్షంలో కాకుండా సమావేశ మందిరంలోనే సామాజిక తనిఖీ నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. అయితే బడ్జెట్ కొరత పేరుతో ప్రజల భాగస్వామ్యాన్ని పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు ఇప్పటికీ మిగిలే ఉన్నాయి.

### బిఆర్ఎస్ పార్టీకి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి శ్యాం బిఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పదవ వార్డుకు బిఆర్ఎస్ టికెట్ ఆశించిన నాకు పార్టీలోని కొంతమంది కలిసి టికెట్ ఇవ్వకుండా చేశారని వారు ఆరోపించారు.17 ఏళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీ కోసం నమ్మకంగా పనిచేస్తే నమ్మక ద్రోహం చేశారంటూ శ్యాం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆలోచించి కార్యకర్తలు,నాయకులు పార్టీలో నుంచి బయటకు వెళ్లకుండా ఉండాలంటే బిఆర్ఎస్ పార్టీలో నమ్మకద్రోహం చేస్తున్న కొంతమంది నాయక ముఠాను పక్కకు పెట్టాలని లేనియెడల పార్టీ మనుగడ కష్టమని ఆయన పేర్కొన్నారు.

### ముగిసిన సిఎం కప్ మండల స్థాయి పోటీలు

**- రాష్ట్రస్థాయిలో రాణించాలి - తహసిల్దార్ కిరణ్ కుమార్**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్--2వ ఎడిషన్ ఎంపిక క్రీడా పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో తహసి ల్దార్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, ఎస్ఐ సందీప్ కుమార్, ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య పెగడపల్లి**

మండలం లోని నామాపూర్ గ్రామంలో మంగళవారం జెడ్పి ఉన్నత పాఠశా లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిర్ర రజిత-రమనాకర్ దేవాలయ చైర్మన్ గోపువీరారెడ్డి అభ్యర్థన మేర రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహన మెంబర్ ఇనుగుర్తిరమేష్ జి ఎల్ టి కో-ఆర్డినటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు.. ఈ శిబిరంలో 200 మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోగా వైద్యులు పరీక్షించి కంటి సమస్యతో బాధపడుతున్న పలువురికి ఉచిత కంటి ఆపరేషన్ చేస్తామన్నారు. అనంతరం కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో పేదవారికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ వంటి సేవలు చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులను కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ విష్ణు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు దాసరితిరుపతి రెడ్డి సెక్రటరీ చంద్రశేఖర్ ట్రెజరర్ సురేందర్ కన్వీనర్ ఇనుగుర్తి.రమేష్, జెడ్పిఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సులోచన ఎఫ్ వి డి జి మోరభద్రేశం, మాజీసర్పంచ్ఇనుగండ్ల.కరుణాకర్ రెడ్డి మాజీ ఉప-సర్పంచ్ పెద్ది.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### మిత్రుని జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాలకు 20 వేల సామాగ్రి వితరణ,

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో కుక్కకాటుకు గురై ఇటీవల మృతి చెందిన కీర్తి శేషులు కాంపెల్లి దిలీప్ జ్ఞాపకార్థం (2020-21)పదవ తరగతి మిత్ర బృందం,20 వేల విలువ గల పోడియం, ఆకుపచ్చని తివాచీ ని, ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థులు పాఠశాల సౌకర్యార్థం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో,క్రీస్తు శేషులు కాంపెల్లి దితాప్, బాల్య మిత్రులు, ఉపాధ్యాయులు,రమాదేవి ర్, మాలతి వి ప్రశాంత్, న్ నరేష్ కుమార్, కే,క్రిష్ణారెడ్డి, న్,శ్రీలత, ప్రీ ప్రైమతి శిక్షకురాలు శిరీషా తదితరులు పాల్గొన్నారు.

### మురుగు కాలువలలో చెత్త వేయొద్దు. సర్పంచ్ ప్రవీణ్...

**సూర్య మెట్‌పల్లి రూరల్ :-**



గ్రామంలోని మురుగు కాలువలో చెత్త వేయకుండా ఇంటికి వచ్చే చెత్త సేకరణ వాహనానికి అందించాలని మండలంలోని వేంపేట గ్రామ సర్పంచ్ గోరుమంతల ప్రవీణ్ కుమార్ గ్రామ ప్రజలకు సూచించారు. మంగళవారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. నూతన పాలకవర్గం ఏర్పాటు జరిగిన రోజు నుండి ప్రతిరోజు 15 మంది పారిశుద్ధ్య కార్మికులతో పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాలుగవ వార్డు సభ్యుడు చంద్రచారి దశకంట రాజు ఉన్నారు.

# డిస్పెన్సరీ లో అత్యవసర సేవలకు ఫోన్ సేవలు వినియోగించుకోండి

## - అత్యవసర సమయంలో ప్రతి నిమిషం విలువైనదే - జీఎంలు సుంకర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**

డిస్పెన్సరీలో అత్యవసర సేవలకు ఫోన్ సేవలు వినియోగించుకోవాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడడానికి అత్యవసర సమయంలో కమ్యూనికేషన్, ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ చాలా కీలకమని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని స్థానిక సింగరేణి డిస్పెన్సరీ నందు ఏర్పాటు చేసిన ఇంటర్ కమ్ టెలిఫోన్ సౌకర్యాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడడానికి అత్యవసర సమయంలో కమ్యూనికేషన్, ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ ప్రతి నిమిషం చాలా కీలకమని, అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చిన వారికి వైద్య సిబ్బంది అన్ని రకాల సహాయ, సహకారాలు అందించి మెరుగైన వైద్యం అందించాలని, ఇంకా మెరుగైన వైద్య పరీక్షలు చేయడానికి కావలసిన నూతన వైద్య పరికరాలను ఏర్పాటు చేసుకుందామని, అట్టి పరికరాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అత్యవసర సమయాల్లో ఇంటర్ కం టెలిఫోన్ నెంబర్ 593, 594, లకు ఫోన్ చేయవచ్చునని, అదేవిధంగా ఎస్.టి.డి, సెల్ నుంచి ఫోన్ చేసే వారికి 08728-260593, 08728-260594 నంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోలా శ్రీనివాస్, ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, ఐఇడి డిజిఎం బి.టి.మురళీకృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వర్ధినేని కళ్యాణచక్రవర్తి, ఏరియా వర్క్ షాప్ డిజిఎం రామ్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

## - టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణ సమగ్ర అభివృద్ధి కేవలం దార్శని కత కలిగిన మాజీ మంత్రి కేటీఆర్ మార్గదర్శ కత్వంలో, బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల కాలంలో సిరిసిల్ల పట్టణం కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందని, ఇది కేసీఆర్, కేటీఆర్‌ల సంకల్పం వల్లే సాధ్యమైందని ఆగయ్య గుర్తు చేశారు. కేటీఆర్ చొరవతోనే సిరిసిల్లకు మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ వంటి విద్యా సంస్థలు వచ్చాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం




ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో సిరిసిల్ల ముందువరుసలో నిలవడానికి బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీ చేసిన కృషయే కారణమని పేర్కొన్నారు.నేత కార్మికులకు ఏడాది పొడవునా పని కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన 'బతుకమ్మ చీరల' పథకం వారి జీవన స్థితిగతులను మార్చిందని, ఆ ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. ప్రభుత్వం మారగానే నేత కార్మికులను అవమానపరుస్తూ మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇన్‌చార్జికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా అభ్యర్థులను ఎంపిక చేశారని, మున్సిపాలిటీపై తిరిగి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు స్థానిక అభ్యర్థులనే కాకుండా కేసీఆర్, కేటీఆర్‌ల అభివృద్ధి వైపు నిలబడి బీఆర్ఎస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. వి హబ్ త్వరలో అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు.2025-26 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1916 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1471 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల క్రింద 651 కోట్ల పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు.ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2025-26 లో 1215 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 926 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 111 స్వశక్తి సంఘాలకు 361 కోట్ల 60 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. మెప్మా క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అదనంగా 494 సంఘాలకు 63 కోట్ల 2 లక్షల రూపాయల రుణం పంపిణీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మహిళా సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రికవరీ పై కూడా శ్రద్ధ పెట్టాలని, ఎక్కడా ఎన్.పి.ఏ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణ పంపిణీ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జరగాలన్నారు. రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులకు మరో విడత రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 8 కోట్ల 57 లక్షల సబ్సిడీతో 119 యూనిట్ల, స్టాండ్ అప్ ఇండియా క్రింద 5 కోట్ల 17 లక్షల సబ్సిడీతో 57 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నా రు. ముద్ర రుణాల కింద 14,718 మందికి 173 కోట్ల రూపాయలు అందించామన్నారు. చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 74 దరఖాస్తులను ఆమోదించి రుణాలు పంపిణీ చేశామని, మరో 37 దరఖాస్తులు పెండిం గ్లో ఉన్నాయని వీటిని పరిశీలించి అర్హులకు రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీం క్రింద జిల్లాలో 1270 మంది అర్హులైన అభ్యర్థులకు 11 కోట్ల 43 లక్షల రుణాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమ్మె ప్రచార కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు సదానందం కుమారస్వామి కొండ సంజీవ్ లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్ రెడ్డి మృతి

**- హైదరాబాద్ నుంచి నేడు భౌతిక కాయం మంథని కి తరలింపు**

**- రేపు అంత్యక్రియలు**

**సూర్య మంథని**



మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్ రెడ్డి అనారోగ్యంతో గత కొద్దిరోజుల నుంచి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన రామ్ రెడ్డి సుదీర్ఘ కాలం పాటు సర్పంచిగా గ్రామప్రజలకు సేవలందించి, అనంతరం జరిగిన ఎన్నికల్లో ముత్తారం ఎంపీపీగా గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో పార్టీలో చేరిన రామ్ రెడ్డి, 1994 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు పై టిడిపి పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై విజయం సాధించారు. శ్రీపాదరావు మరణానంతరం 1999 లో జరిగిన ఎన్నికల్లో ఆయన తనయుడు శ్రీధర్ బాబు చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2021లో టిఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. ప్రస్తుతం రామ్ రెడ్డి పెద్ద కుమారుడు సునీల్ రెడ్డి మంథని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆయన చిన్న కుమారుడు అనిల్ రెడ్డి అమెరికాలో ఉద్యోగం చేస్తూ స్థానికంగా స్థిరపడ్డారు. రామ్ రెడ్డి మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నేడు ఆయన భౌతికకాయాన్ని మంథని కి తరలించి ప్రజలు, అభిమానుల సందర్శన అనంతరం గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తారని వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## మున్సిపల్ పోరులో అసలైన కాంగ్రెస్ నాయకులకు మొండి చేయంటూ నిరసన

**- ఫారాల కేటాయింపుపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తి**

**- పార్టీకి రాజీనామా చేసిన యూత్,మహిళ అధ్యక్షులు.**

**సూర్య, రాయికల్**



నిజమైన కార్యకర్తలకు కాకుండా పార్టీలో సభ్యత్వం లేని వారికి బీ--ఫారాలు ఇచ్చారని రాయికల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పార్టీ సభ్యత్వం కు రాజీనామా చేశారు. రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ళ నుండి పార్టీ కోసం కష్టపడ్డా నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని,జెండా మోసిన వారికీ కాకుండా ఇతర పార్టీల నాయకులకు టికెట్ లు కేటాయించడం దారుణం అన్నారు. బీసీ బిడ్డగా పార్టీ కోసం ఏళ్ళ నుండి కొనసాగిన తనకు టికెట్ ఇవ్వకుండా అగ్రవర్ణాలకు కొమ్ముఖాస్తు తనకు అన్యాయం చేసారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత పార్టీకి రాజీనామా చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిన కార్యకర్తలకు ఈసారి కూడా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లాలోని ఇద్దరు పెద్ద నేతల వర్గపోరుతో స్థానిక కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని,రెండవ వార్డులో బీ-ఫారం వచ్చినా కార్యకర్తల కన్నీళ్లతో పోటీలో నిలబడనని పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ తెలిపారు. 9వ వార్డుకు బీ-ఫారం ఇవ్వకపోవడంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తన్నట్లు బత్తిని నాగరాజు,5వ వార్డుకు బీ--ఫారం కేటాయించకపోవడంతో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపాముల మమత పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపురపు నరసయ్య,భూమా గౌడ్,మున్ను,నరేష్, కొయ్యడి మహిపాల్ రెడ్డి దిలీప్ మోబిన్ భూమయ్య,శివకుమార్, లింగారెడ్డి,అశోక్, నర్సింహా రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ వాసికి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ఇన్ సోషల్ వర్క్ అవార్డు ప్రదానం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ కాయితి శంకర్ కు లూసియాన యూనివర్సిటీ (అమెరికా ) 2026 సంవత్సరం కు గాను సమాజంలో ఆయన సేవ గుర్తించి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ఇన్ సోషల్ వర్క్ అవార్డు ను యూనివర్సిటీ కంట్రీ డైరెక్టర్ అన్ను కృష్ణ చేతుల మీదుగా పూనే మహారాష్ట్ర లో ప్రధానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కాయితి శంకర్ ను పలువురు అభినందించారు.



## శాతవాహనలో నాణ్యమైన మేలైన పరిశోధనలకై కృషి

**- పరిశోధనలతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం - ఉమేశ్**

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ చేతుల మీదుగా పరిశోధన పర్యవేక్షకులకు నూతన ఉత్తర్వులు కేటాయించడం జరిగింది. విద్యా రంగంలో నూతన ఆవిష్కరణల కొరకు విశ్వవిద్యాలయాలలో పరిశోధనకు పెద్దపీట వేయాలని సంకల్పంతో పిహెచ్డి చేయడానికి పరిశోధకులు ముందుకు వస్తున్న తరుణంలో చాలామంది విశ్వవిద్యాలయ అధ్యాపకులు పదవి విరమణ చేయడం వలన పరిశోధనల లో ఖాళీ ఏర్పడింది. దానిని భర్తీ చేయడానికి విశ్వవిద్యాలయం ఉన్నత విద్య మండలి సహకారంతో విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న సహాయ, సహ, ఆచార్యులకు పర్యవేక్షకులుగా పదోన్నతులు కల్పించింది. విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కళాశాలలలో పరిశోధన సెంటర్లను ఏర్పాటు చేసి వాటిని ముందుకు తీసుకువెళ్లడానికి పర్యవేక్షకులను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయంలోని ఆచార్యులతో పాటు బయట కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు తెలుగులో 05, వృక్షశాస్త్రంలో 05, వాణిజ్యశాస్త్రంలో 07 ను పర్యవేక్షకులుగా గుర్తించి ఉత్తర్వులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని పరిశోధనలలో ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రయత్నం చేయాలని శాతవాహనను తెలంగాణలో మేలైన విశ్వవిద్యాలయముగా నిలపటానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశోధనాభివృద్ధి కేంద్ర సంచాలకులు డాక్టర్ మహమ్మద్ జాఫర్, వైఎస్డి టు విసి డాక్టర్ హరికాంత్ వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబు కి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ వినతి పత్రం అందచేశారు.

హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేపల్లి మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, తాటి శ్రీనివాస్, కొండవేన ప్రభాకర్,నాయకులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల మధ్య సరిహద్దు వివాదం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి వట్టిమల్ల గ్రామాల మధ్యలో ఈత వనం కోసం రెండు గ్రామాల గీత కార్మికుల మధ్య సరిహద్దు వివాదం తలెత్తింది. దీంతో వట్టిమల్ల గీత కార్మికులు ఎక్సైజ్ సీఐ కి పిర్యాదు చేశారు. అయితే గత కొన్ని నీళ్లుగా నిమ్మపెల్లి - వట్టిమల్ల శివారులోని మూలవాగు కింద ఈత చెట్లను నిమ్మ పెల్లి గీత కార్మికులు కల్లు గీస్తూ ఉపాధి పొందుతున్నారు. అయితే మా సరిహద్దులో ఉన్నాయంటూ వటిమల్ల గీత కార్మికులు ఆరోపించడంతో వివాదం తలెత్తింది. దీంతో మంగళవారం ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో సందర్శించి మీరు గ్రామాల గీత కార్మికులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి హద్దులను సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గీత కార్మికులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో 'మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరించారు

## - ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహం

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలోని మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ (గోదావరిఖని బ్రాంచ్) ఆధ్వర్యంలో చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ తో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయమని




అన్నారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానానికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ. 1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ సాగర్, సతీష్, డివో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్ట భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంప్ ప్రారంభం

### -ప్రతి మంగళవారం డాక్టర్ అజయ్ సేవలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామం లో మంగళవారం ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంప్‌ను మండల విద్యాధికారి నరేంద్ర చారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ డాక్టర్ అజయ్ మాట్లాడుతూ, ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండల పరిధిలోని బడి ఈడు వయస్సు గల దివ్యాంగులు, ఫిజియోథెరపీ అవసరం ఉన్న పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. అదేవిధంగా దివ్యాంగ పిల్లలను భవిత కేంద్రంలో చేర్చి, వారి శారీరక-మానసిక అభివృద్ధికి తల్లిదండ్రులు, సంరక్షకులు సహకరించాలని కోరారు. భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సమగ్ర సహాయం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్.గన్నేరం వసంత నర్సయ్య

**సూర్య ఇల్లంతకుంట**



గ్రామంలోనే గ్రామస్థులకు పనులు కల్పిస్తూ, గ్రామాభివృద్ధికై ప్రభుత్వం చేపట్టిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకువాలని గన్నేరం వసంత నర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో పెద్ద మండేఏనే వద్ద పనులను సర్పంచ్ వసంత, ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, వార్డు సభ్యురాలు ఏద్దు విజయలు కలిసి ప్రారంభించారు. పనులు చేసే ప్రాంతంలో అన్నీ విధాలా వసతులను కల్పిస్తూ, పనులు కావాలని కోరిన వారికి వెంటనే కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, వార్డు సభ్యురాలు ఏద్దు విజయ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోనరావుపేట**



ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మామిడిపల్లి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి కోరారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ పనులు లేకపోవడం కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బీరయ్య, కార్యదర్శి సతీష్, ఫీల్ అసిస్టెంట్ జవ్వాజి తిరుపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ-సహాయ కమిటీ సమావేశం

### -బాలింతలకు నెల రోజుల పాటు ఇంటి వద్ద భోజనం అందించేందుకు తీర్మానం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామం లో మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ సహాయ కమిటీ (ALMSC) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కేంద్రం పనితీరు, ఆరోగ్య కార్యక్రమాల అమలు, పోషణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం గురించి కమిటీ సభ్యులకు వివరించారు. అలాగే కొత్త ఞూమీజ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు ప్రతినెలా తప్పనిసరిగా సమావేశాలకు హాజరు కావాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెల గర్భిణీ మహిళలు, బాలింతలు మరియు 0–5 సంవత్సరాల లోపు పిల్లల బరువులు, ఎత్తులు, జబ్బ కొలతలు తీసుకోవాలని నిర్ణయించారు. దీని ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషణ స్థితిని నిరంతరం పర్యవేక్షించనున్నారు. కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన తీర్మానం మేరకు డెలివరీ అయిన బాలింతలకు ఒక నెల రోజుల పాటు ఇంటి వద్ద భోజనం అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కొత్తగా ఏర్పడిన ఞూమీజ కమిటీలో గ్రామ సర్పంచ్‌ను చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. ప్రతి నెలా కమిటీ సమావేశాలకు అందరూ హాజరు కావాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్–సిడిపి కవిత, గ్రామ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్, సూపర్‌వైజర్ సూర్యకళ, అంగన్వాడీ టీచర్లు కళావతి, హేమలత, ఆయాలు, పిల్లలు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి చదువుకో తెలంగాణ గోడపత్రిక ఆవిష్కరన

**సూర్య బోయినపల్లి**




మండలం పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భూమయ్య, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు చదువుకో తెలంగాణ గోడపత్రికను ఆవిష్కరించరూ. వారు మాట్లాడుతూ ఇది పేద విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన గొప్ప కార్యక్రమం "మిషన్ టెన్త్ క్లాస్ చదువుకో తెలంగాణ" ఉపాధ్యాయులు మేనేజర్ వేములవాడ అజయ్ ఎగ్జిక్యూటివ్స్ సాయిల్ల రాకేష్,నరేష్ ,నికిల్ దేవోలప్మెంట్ ఆఫీస్ ఉదారీ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండీ గాలిపల్లి లో సిఎం కప్ క్రీడలు

### - ప్రారంభోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి రాక

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**

మండలం లోని గాలిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడమైదానంలో ప్రభుత్వం నిర్వహించే సిఎం కప్ క్రీడల ప్రారంభోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముస్కానీపేట సర్పంచ్ కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. గాలిపల్లి లో క్రీడలప్రారంభోత్సవం, ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం వుంటుందని తెలిపారు. సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వేసవికాలంలో మంచినీటి ఎద్దడిని నివారణకు చర్యలు చేపట్టాలి

### -డిపిఓ షర్ఫుద్దిన్

**సూర్య ఇల్లంతకుంట**



రాబోవు వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో మంచినీటి ఏద్దడిని ఎదుర్కొనేందుకు సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు కలిసి సమిష్టిగా నివారణకు చర్యలు చేపట్టేలా కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దిన్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో మంచి నీటి సమస్యలను గుర్తించి,వాటి నివారణకు మార్గాలను చూసే విధంగా వుండేలా కృషి చేయాలని డిపిఓ కోరారు. డిపిఓ ను సర్పంచులు, ఎంపిడిఓ,ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్డు ఇఇ, ఇంట్రా ఇ ఇ, ఎంపిడిఓ శశికళ, ఎంపిఓ శ్రీనివాస్,ఏఇ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రాజరాంపల్లి, ఏడు మోటలపల్లి,ఐయితు పల్లి గ్రామా ల్లోని అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలకు పౌష్టిక ఆహారం గుడ్లు బాలామృతం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడు తూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని తిన్న గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలు అనారోగ్య సమస్యలకు గురికాకు ఒడా ఉంటారని అన్నారు. ఈ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహారాన్ని, సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు , మ్యాకల అంజమ్మ మల్లయ్య, ఇస్లావత్ రమేష్ నాయక్, మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచులు ఎద్దు కృష్ణ గోలి సంజీవరెడ్డి, అంగన్వాడి టీచర్లు సింగిరెడ్డి లక్ష్మి, మిర్యాని పాల్గొన్నారు.

## బోరు బావి మోటార్ల కేబుల్ వైర్లు చోరీ

**సూర్య బోయినపల్లి**



రైతుల వ్యవసాయ బావి బోరు మోటార్లకు సం బంధించిన కేబుల్ వైర్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన బోయినపల్లి మండల పరిధిలోని తడగొండ లో చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. తడగొండ గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పొలాల వద్ద బావి, బోరు మోటార్లకు కరెంటు సరఫరా చేసేందుకు కనెక్టింగ్ కేబుల్ వైర్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళ గుర్తుతెలియని దుండగులు వైర్లను ఎత్తుకెళ్లినట్లు గ్రామానికి చెందిన గంగారెడ్డి, తదితర రైతులు తెలిపారు. గ్రామానికి చెందిన దాదాపు 20మంది కేబుల్ వైర్లు అపహరణకు గురైనట్లు చెప్పారు. మంగళవారం ఉదయం పొలాలకు వెళ్లిన రైతుల వైర్లు కట్ చేసి ఉండటాన్ని గమనించరూ. కేబుల్ వైర్లు కాల్చి అందులోని రాగిని తీసి అమ్ముకునేందుకు దొంగలు వైర్లు కట్‌చేసి తీసుకెళ్లి ఉంటారని రైతులు చెబుతున్నారు. ఇట్టి సంఘటన తో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ

## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## - కాంగ్రెస్ వద్ద అభివృద్ధికి నిధులే లేవు

## - బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే మరింత నిధులు తెస్తా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ అంటే భూ రాక్షసుల సమితి అని, పదేళ్ల పాలనలో కరీంనగర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా కనిపించిన భూములన్నింటినీ కబ్జా చేసి ప్రజలను అరిగోస పెట్టిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. పొరపాటున బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే ప్రజల ఇండ్లను కూడా కబ్జా చేస్తారని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద అభివృద్ధికి నిధులే లేవని, 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధి కోసం తాను కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1500 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చానని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో ప్రధాన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, అంబేద్కర్



స్టేడియం-గణేష్ నగర్ రోడ్డు వంటి పనులు పూర్తయ్యాయని వివరించారు. ఒకప్పుడు ముంపు ప్రాంతంగా ఉన్న అల్కాపురి కాలనీ స్మార్ట్ సిటీ నిధులతో అభివృద్ధి చెందిందని చెప్పారు. డంపింగ్ యార్డ్ సమస్యకు బీఆర్ఎస్‌నే బాధ్యత వహించాలన్నారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సహకారంతో రూ.50 కోట్ల నిధులు తీసుకొచ్చామని, బయోమైనింగ్‌కు మరో రూ.18 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపకుండా కావాలని జాప్యం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే ప్రధాని నరేంద్ర మోదీని కలిసి మరింత నిధులు తీసుకొచ్చి పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, 9, 39, 40 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానందం, కాసర్ల లక్ష్మీ నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీని నమ్ముకున్న వాళ్లను నట్టేట ముంచారు

## - బిఆర్ఎస్ కోవర్టులకు కాంగ్రెస్ టికెట్లు - టికెట్ రాని అభ్యర్థుల ఆవేదన

**సూర్య, హుజురాబాద్**

కష్టకాలంలో పార్టీని నమ్ముకుని జెండా మోసి అవమానాలు పొందిన తమ లాంటి సీనియర్ నాయకులను కాదని బిఆర్ఎస్ కోవర్టులకు, డబ్బున్న వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ టికెట్ రాని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, వార్డు అధ్యక్షురాలు కడారి తిరుమల, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. అప్సర్, నాయకులు గాలిబు నరేష్, తౌసిఫ్, ఎండి. సాధిక్, కుర్ర శ్రీనివాస్ గౌడ్, కుడికాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ... గత పది ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎన్నో కష్టాలు పడి పార్టీలో కొనసాగితే టికెట్లు అడిగేసరికి టిఆర్ఎస్ నుండి వచ్చిన వారికే టికెట్లు ఇచ్చి తమ గొంతు కోశారని అన్నారు. గత ఉప ఎన్నికల్లో తాము ఎన్నో బాధలు పడి, బిఆర్ఎస్ పార్టీని తట్టుకొని బల్మూరి వెంకట్ గెలుపు కోసం కృషి చేశామని, మొన్నటి ఎన్నికల్లో ప్రణవ్ బాబు విజయం కోసం కృషి చేశామని అన్నారు. కానీ నియోజకవర్గ



ఇంచార్జి ప్రణవ్ బాబు కొంత మంది కోటరీ మాటలు విని నిజాయితీగా పార్టీ కోసం కృషి చేసిన తమను టిక్కెట్ ఇవ్వకుండా పక్కనపెట్టి అవమానించాడని అన్నారు. పార్టీ అధిష్టానం ఇప్పటికైనా హుజురాబాద్ మున్సిపాలిటీలో వచ్చిన కాంగ్రెస్ టికెట్ల గోల్మాల్ విషయంపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాదని డబ్బున్న వారికే టికెట్లు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం మేము కృషి చేయడమే నేరమా అని వారు ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బల్మూరి విజయం కోసం కృషి చేస్తే మమ్మల్ని ఎమ్మెల్సీ బల్మూరి వర్గంగా భావించి టికెట్లు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. పార్టీ ఎవరిని పంపిస్తే వారి విజయం కోసం తాము పని చేశామని, కానీ ప్రస్తుత ఇంచార్జి ప్రణవ్ బాబు తమపై కక్ష పెంచుకొని కొంత మంది తప్పుడు మాటలు నమ్మి పార్టీకి నష్టం చేస్తున్నారని వారు ఆరోపించారు. పార్టీ కోసం పని చేసిన వారిని కాదని డబ్బు సంచులు ఉన్న వారికి, పార్టీ మారిన వారికి టికెట్లు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని తాము కృషి చేస్తే టికెట్లను ఎవరికి పడితే వారికి ఇవ్వడం పార్టీకి నష్టం కాదని వారు ప్రశ్నించారు. అందరి బాధలు తెలుసుకోవలసిన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు నిజమైన కార్యకర్తలను మోసం చేయడం దారుణమని అన్నారు. తమకు టిక్కెట్ రాకపోయినా ఇండిపెండెంట్ గా పోటీ చేసి తిరిగి కాంగ్రెస్ జెండా కప్పుకుంటామని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా హుజురాబాద్ మున్సిపాలిటీలో జరిగిన టికెట్ల కేటాయింపు విషయంలో స్పష్టమైన విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. పార్టీని బతికించుకోవాలంటే పార్టీ కార్యకర్తలకు నమ్ముకున్న వారికి టికెట్లు ఇవ్వాలని, బిఆర్ఎస్ కోవర్టులకు టికెట్లు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కి నష్టం చేశారని అన్నారు. తాము నిజాయితీగా పని చేయడమే తమ తప్ప అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ టికెట్ ఇస్తా అని మోసం చేసిండ్లు

## - బి ఫామ్ ఇచ్చి చింపేసిన్లు - రోదించిన మహిళా నాయకురాలు

**సూర్య మెట్‌పల్లి**

కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తానని మోసం చేయడమే కాకుండా చేతికి ఇచ్చిన బీ ఫామ్‌ను చించి వేశారని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆదుర్తి హరిత ఆరోపించింది. మంగళవారం జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసంలో తనకు మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ 24 వార్డు కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదని కన్నీటి పర్యంతమైంది. ఆమెను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి ఓదార్చింది. అనంతరం అక్కడినుండి మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి ఆందోళన చేపట్టింది. అనంతరం హరిత మాట్లాడుతూ. ఉదయం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య ఫోన్ చేసి జగిత్యాలకు వచ్చి బీ ఫామ్ తీసుకెళ్లా



మని చెప్పాడని అక్కడికి వెళ్ళిన రెండు గంటల తరువాత జిల్లా అధ్యక్షుడు నందయ్య బీ ఫామ్ ను చింపివేశాడని కన్నీరుమున్నీరుగా విలపించింది. బీ ఫామ్ ఎందుకు చింపివేశారని ప్రశ్నిస్తే జువ్వాడి నర్సింగరావు టికెట్ ఇవ్వకూడదని చెప్పాడని అందుకే చూపివేశానని నర్సింగరావు ను అడగాలని చెప్పాడని. ఈ విషయంపై జువ్వాడి నర్సింగరావును అడుగగా నేనేం చేయలేనని చేతులెత్తేశారంటు రోదించింది. గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశానని పట్టణ మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇలా చేయడం సరికాదు అంటూ ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరు కావాలని కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తీయించి వేశాడని ఆరోపించింది. తనకు అన్యాయం చేసిన పార్టీలో కొనసాగలేనని తన పదవికి రాజీనామా చేస్తు న్నట్లు తెలిపింది.



# సంకల్ప అకాడమి ఆధ్వర్యంలో గురుకుల ఉచిత నమూనా పరీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 5వ తరగతి విద్యార్థుల కోసం గురుకుల ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఉచిత నమూనా పరీక్షను లక్ష్మీ సంకల్ప అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నామని చైర్మన్ కె.స్నేహ వినయ్, డైరెక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే గురుకుల సెట్ పరీక్ష విధానం, ప్రశ్నల సరళి, పరీక్షా మెలకువలు విద్యార్థులకు పరిచయం చేయడం లక్ష్యంగా ఈ నమూనా పరీక్షను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 8,2026 ఆదివారం రోజున సిరిసిల్లలోని సెలెస్టియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నిర్వహిస్తున్నామని గురుకుల ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. పరీక్షలో పాల్గొనదలచిన విద్యార్థుల ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని పూర్తి వివరాలకై ఈ క్రింది నంబర్‌ను 93460 95300 సంప్రదించాలని కోరారు.

# క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలాలి

## - జడ్జి దుర్గం గణేశ్

**సూర్య - సుల్తానాబాద్**



క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లకు క్యాన్సర్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రమాదేవి, న్యాయవాదులు మాడూరి ఆంజనేయులు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, తదితరులు ఎస్సై వేణుగోపాల్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ ఎన్నికల బరిలో 13 వార్డులకు 48 మంది అభ్యర్థులు పోటీ

**సూర్య మంథని**

మంథని మున్సిపల్ ఎన్నికల బరిలో 13 వార్డులకు 42 మంది ప్రధానపార్టీ అభ్యర్థులతో పాటు 6 గురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు. మంగళవారం నామినేషన్ల ఉప సంహరణ అనంతరం మంథని మునిసిపల్ 13 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 13 మంది, బిఆర్ఎస్ పార్టీ నుంచి 13 మంది, బిజెపి నుంచి 12 మంది, బీఎస్పీ నుంచి 2, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి ఒకరు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా 6 గురు ఎన్నికల బరిలో నిలిచారని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాంభద్రునిపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రాంబద్రునిపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, గ్రామ సర్పంచ్ కాశవేని కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు వివిధ రకాల పరీక్షలు చేసి ఉచిత మందులు పంపించేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి హేమలత, ఉప సర్పంచ్ ఎద్దు క్రిష్ణ, నాయకులు ఓరుగుల శ్రీనివాస్, రాజేశ్వరరావు, గోపాలమిత్ర ఎండి జానీ, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఇవ్వని కాంగ్రెస్కు ఓటు దండగ

## - గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

రెండున్నర సంవత్సరాలుగా మునిసిపాలిటీలకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయడం దండగ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఆర్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో విలేకరులతో మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ మున్సిపాలిటీ అధిక సీట్లు బిజెపి అభ్యర్థులు గెలిచి చైర్మన్ పదవి సాధిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు తీవ్ర అ సంతృప్తి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే లాభం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకుడు మహేష్, నిర్మలారెడ్డి వెంకట్రెడ్డి నల్ల సుమన్ గంగిశెట్టి రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్–బీజేపీ రెండేళ్ల పాలనలో కరీంనగర్ విధ్వంసం

## - బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం - మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్, బీజేపీ పార్టీ ప్రభుత్వాల రెండేళ్ల పాలనలో కరీంనగర్ పూర్తిగా విధ్వంసం అయిందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం కరీంనగర్ నగరంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని 40వ డివిజన్, 4వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు 40వ డివిజన్ అభ్యర్థి నలువాల పుష్పలత–రవీందర్, 4వ డివిజన్ అభ్యర్థి బెజ్జంకి అంజయ్య ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తిలకం దిద్దారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా గంగుల మాట్లాడుతూ, తాను కరీంనగర్కు చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరమంతా సీసీ రోడ్లు వేసి, సౌత్ ఇండియాలోనే రెండవ కేబుల్ బ్రిడ్జిని నిర్మించామని గుర్తు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండేళ్లుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి, డంపింగ్ యార్డ్ సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. ఈ నెల 11న జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్, 40వ డివిజన్ అభ్యర్థి నలువాల పుష్పలత–రవీందర్, 4వ డివిజన్ అభ్యర్థి బెజ్జంకి అంజయ్య, 4వ డివిజన్ ఇన్‌చార్జ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, పట్నం తిరుపతి, జక్కని ఉమాపతి, ప్రభాకర్, వీరస్వామి గౌడ్, సుధాకర్, పొన్నం రాజు, శేఖర్, దుర్శేడ్ ఫ్యాక్ మాజీ చైర్మన్ నరసయ్య, ఆరే శ్రీకాంత్, రాజ్ కమల్, కుమార్, వేల్పుల నారాయణ, గోలే సంతోష్ తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అందరికీ సమ న్యాయం

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

కాంగ్రెస్ పాలనలో అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లో ఆయన డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడమే కాకుండా వివిధ కులసంఘాలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల వారిని సమదృష్టితో చూడటమే కాకుండా వారి సంక్షేమం, అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. అంతేకాకుండా ఆయా సామాజికవర్గాల కోసం కుల సంఘ భవనాలకు



స్థలాలు మంజూరు చేయడమే కాకుండా వాటి నిర్మాణాలు నిధులు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గానికి అన్యాయం జరగదని, అందరికీ సముచిత న్యాయం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, రుణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. పేదల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్పొరేషన్ ఎన్నికల్లో మద్దతు తెలపాలని ఆయన కోరారు. అందులో భాగంగానే 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు,కంది లక్ష్మీనారాయణ రెడ్డి, చిందం కిష్టయ్య కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్,ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్రి అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మున్సిపల్ ఎన్నికల బరిలో నిలబడే కాంగ్రెస్ అభ్యర్థుల వివరాలను అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు ఉన్న, గెలుపు అవకాశాలు మెండుగా ఉన్న "గెలుపు



గుర్రాలను" మాత్రమే మున్సిపల్ పోరు కోసం ఎంపిక చేశామని ఆయన స్పష్టం చేశారు.సిరిసిల్ల పట్టణ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేత కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు.నేతన్నలకు 24 గంటల పని కల్పించే లక్ష్యంతో రెండు కోట్ల ఇందిరమ్మ చీరల ఆర్డర్లను ఇప్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. పట్టణ సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల ప్రజలు అభివృద్ధి వైపు నిలబడి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశ్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, వైద్య శివ ప్రసాద్, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను డిజిపికి వివరించిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల లో జరగనున్న ఎన్నికల దృష్ట్యా చేపట్టినటువంటి భద్రతా చర్యలను, ఎన్నికల నియమాలు అమలు తదితర అంశాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డికి వివరించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిజిపి కార్యాలయం నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. సందర్భంగా ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలను డీజీపీ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టినటువంటి ఎన్నికల నిర్వహణ, రౌడీ షీటర్ ల బైండోవర్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సమస్యాత్మక ప్రాంతాల్లో చేపట్టే ప్రత్యేక చర్యలను ఎస్పీ అశోక్



కుమార్ డిజిపికి వివరించారు. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు, రెచ్చగొట్టే పోస్టులను పెట్టే వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పి తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జగిత్యాల డీఎస్పి రఘు చందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**సూర్య వెల్గటూర్**

వెల్గటూర్ మండలం స్తంభపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి అడ్లూరి కి ఘనస్వాగతం పలికారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ వారు మంగళవారం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, సర్పంచ్ భూపల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాంగండ్ల గంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తటిపర్తి శైలేందర్ రెడ్డి, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుస లక్ష్మణ్, వెంకటాపూర్ సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి, మెరుగు మురళీ గౌడ్, ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గంధ్ర ప్రతాప్ రావు,గంధ్ర శ్రీకాంత్ రావు,అవ్వ సాయి క్రిష్ణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

## - ఎన్నికల సాధారణ పరిశీలకులు జి జితేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని మైక్రో అబ్జర్వర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పోలింగ్ బూత్ లోపల, బయట నిరంతరం పరిశీలించాలని తెలిపారు. విధుల నిర్వహణలో తప్పకుండా గుర్తింపు కార్డు ధరించాలని అన్నారు. పోలింగ్ ముందు రోజు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోలింగ్, ఓటింగ్, పోలింగ్ ఏజెంట్ల నియామకం వంటివి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ సరళిని తెలియజేయాలని, పరిస్థితులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆడిట్ అబ్జర్వర్ ఎం.మనోహర్, నోడల్ అధికారి, జెడ్పి సీఈఓ శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మోహినుద్దీన్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు పాల్గొన్నారు.



# బస్తీ దవాఖాన వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

## - జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుజాత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బస్తీ దవాఖాన వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుజాత అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని బస్తి దావాఖానలో పనిచేస్తున్న వైద్యాధికారులకు నర్సింగ్ ఆఫీసర్లకు ఫార్మసీ ఆఫీసర్లకు సపోర్టింగ్ స్టాఫ్‌కు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత అధ్యక్షతలో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని, సిబ్బంది అందరూ ఆధార్ బేస్ట్ అటెండెన్స్ ఇవ్వాలని లేనిచో వచ్చే నెల నుండి జీతాలు ఆపబడతాయని హెచ్చరించారు. ప్రతిరోజు ఓపి 80 కి మించి ఉండాలని ఇందులో కనీసం 10 టు 15% మంది నుండి రక్త నమూనాను సేకరించి టీహబుకు పంపించవలసిందిగా ఆదేశించారు. ప్రతినెల వెల్నెస్ సెంటర్ యాక్టివిటీస్‌ను జరపాలని అదేవిధంగా జాస్ మీటింగ్లు ప్రతి నెల నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు ఆక్టివిటీ నడుస్తుందని ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించవలసిందిగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నరేంద్ర డాక్టర్ రాజేందర్ డిపీఓ రవీందర్ హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, హెచ్ఈఓ రాజేశం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# జమ్మికుంట లో పోటీలో ఉన్న బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీకి జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థుల కు మంగళవారం బీఫామ్ లు అందజేశారు ఒకటో వార్డులో కాంగ్రెస్ తరపున బొంగోని సంగీత బి ఆర్ ఎస్ తరపున పోలు దివ్య బిజెపి తరపున పోలు కవిత రెండో వార్డులో కాంగ్రెస్ తరపున పాత శ్వేత బిఆర్ఎస్ తరపున పోలేని శిల్ప బిజెపి తరపున మల్లాడి సుజాత మూడో వార్డులో కాంగ్రెస్ తరపున జె గీత బి ఆర్ ఎస్ తరపున పూరెల్ల శ్రీనిధి బిజెపి నుండి కొలకాని రాజకుమారి నాలుగో వార్డులో కాంగ్రెస్ తరపున జునూతుల కోణారెడ్డి బిఆర్ఎస్ తరపున పోలేని అజయ్ బిజెపి తరపున పెంకురాల కిషోర్ ఐదో వార్డులో కాంగ్రెస్ తరపున యాట్ల సునీత బిజెపి తరపున శనిగరపు స్వరూప బిఆర్ఎస్ తరపున యాట్ల జ్యోతి ఆరో వార్డులో కాంగ్రెస్ తరపున శ్రీపతి స్వర్ణలత బిజెపి తరపున ఎండి జాహీదా బి ఆర్ఎస్ తరపున పొనగంటి విజయలక్ష్మి ఏడో వార్డులో కాంగ్రెస్ తరపున పొనగంటి మధు బీజేపీ తరపున ఉడుగుల మహేందర్ బిఆర్ఎస్ తరపున ఏ బూసి ఆర్యన్ కౌశిక్ 8 వ వార్డులో కాంగ్రెస్ తరపున ములుగురి సదయ్య బిఆర్ఎస్ తరపున కొలుగూరి సురేష్ బిజెపి తరపున దుర్గం సోని తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ తరపున బుడిగ శ్రీకాంత్ బీజేపీ తరపున పొనగంటి రవికుమార్ బిఆర్ఎస్ తరపున పొనగంటి రాము 10 వ వార్డులో కాంగ్రెస్ తరపున శీలం సంధ్య బిజెపి తరపున దూరపాటి చందన బిఆర్ఎస్ తరపున




బిట్ల స్వరూప 11వ వార్డులో కాంగ్రెస్ తరపున పొనగంటి విష్ణువర్ధన్ బిజెపి తరపున కడెం సతీష్ బి ఆర్ ఎస్ తరపున పొనగంటి సంపత్ 12వ వార్డులో కాంగ్రెస్ తరపున పూదారి రేణుక బిజెపి తరపున దాసరి విజయ బి ఆర్ ఎస్ తరపున చుంచు రమాదేవి 13వ వార్డులో కాంగ్రెస్ తరపున ఎగిత సుజాత బిజెపి తరపున నిట్టూరు సరిత బి ఆర్ ఎస్ తరపున దయ్యాల సుజాత 14వ వార్డులో కాంగ్రెస్ తరపున దొడ్డే కళ్యాణి బిజెపి తరపున పంజాల జ్యోతి బి ఆర్ఎస్ తరపున మైస శిరీష 15వ వార్డులో కాంగ్రెస్ తరపున పాతకాల మౌనిక బిజెపి తరపున ఆకునూరి మౌనిక బిఆర్ఎస్ తరపున తనుగుల తిరుమల 16 అవార్డులో కాంగ్రెస్ తరపున మిడిదొడ్డి శంకర్ బిజెపి తరపున పుల్లూరు ప్రశాంత్ బి ఆర్ ఎస్ తరపున కోలుగురి సురంజన్ 17వ వార్డులో కాంగ్రెస్ తరపున సుంకరి రమేష్ బీజేపీ తరపున కనుమల్ల గణపతి బిఆర్ఎస్ తరపున పోడేటి రామస్వామి 18 వ వార్డులో కాంగ్రెస్ తరపున కుతాడి తిరుపతి బిఆర్ఎస్ తరపున తిరుపతి శ్రీనివాస్ బిజెపి తరపున లోకిని రాజేష్ 19వ వార్డులో కాంగ్రెస్ తరపున దేశిని కోటి బిజెపి తరపున రాయబారపు సురేష్ బి ఆర్ ఎస్ తరపున ముంతాజ్ అలీ అహ్మద్ 20వ వార్డులో కాంగ్రెస్ తరపున ఎర్రం ఉష బిజెపి తరపున గుర్రం కావ్య బిఆర్ఎస్ తరపున కొక్కుల శ్రీలత 21 వార్డులో కాంగ్రెస్ తరపున నాగుల ప్రేమ్ సాయి బిజెపి తరపున నీల కుమార్ బిఆర్ఎస్ తరపున చింతల శ్రీనివాస్ 22వ వార్డులో కాంగ్రెస్ తరపున పొనగంటి శారద బిజెపి తరపున కంకణాల రమాదేవి బిఆర్ఎస్ తరపున మంద రాధా 23వ వార్డులో కాంగ్రెస్ తరపున ఎండి సలీం బిజెపి తరపున పత్తి జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ తరపున తక్కలపల్లి రాధిక 24 వ వార్డులో కాంగ్రెస్ తరపున ఏ స్రవంతి బిజెపి తరపున పుష్పలత బిఆర్ఎస్ తరపున చిలువేరు స్వాతి 25వ వార్డులో కాంగ్రెస్ తరపున రావికంటి వాసవి బిజెపి తరపున మురికి మౌనిక బిఆర్ఎస్ తరపున బచ్చు మాధవి 26 వార్డులో కాంగ్రెస్ తరపున దిడ్డి కోమల బిజెపి తరపున కొండపర్తి విజయ బి ఆర్ ఎస్ తరపున ముద్రగడ పద్మప్రియ 27వ వార్డులో కాంగ్రెస్ తరపున పంజాల అజయ్ బిజెపి తరపున శీలం శ్రీనివాస్ బిఆర్ఎస్ తరపున గాజుల భాస్కర్ 28 వార్డులో కాంగ్రెస్ తరపున ఒగ్గు రమేష్ బిజెపి తరపున అద్వాల కుమార్ బిఆర్ఎస్ తరపున చొప్పరి తిరుపతి 29 వార్డులో కాంగ్రెస్ తరపున మాచర్ల రాజు బిజెపి తరపున టంగుటూరి రాజ్ కుమార్ బిఆర్ఎస్ తరపున లెంకలపల్లి అశోక్ 30 వార్డులో కాంగ్రెస్ తరపున చందా రాజు బిజెపి తరపున బచ్చు శివకుమార్ బిఆర్ఎస్ తరపున రామడుగు రవీందర్రావు లు పోటీ చేస్తున్నారు

## అంగన్వాడి కేంద్రంలో పిల్లల పోషక ఆహారం పై అవగాహన

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పిల్లలకు బాలింతలకు గర్భవతులకు ఇచ్చే పోషక ఆహారంపై గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రాజమణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోషకాహారం ఏడు నెలల వయసు నుండి మూడు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఒక ప్యాకెట్ కోడిగుడ్లు, బాలింతలకు గర్భవతులకు ప్రతి రోజు పోషక ఆహారం అందించట గురించి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చేపురి వెంకటేష్ ,పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు అని రంగాల్లో రాణించాలి

**-మల్లారెడ్డిపేట సర్పంచ్ ఉ వార్డు నెంబర్ల కు సన్మాణం**

**- అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



యాదవులు అని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంతి యాదవ్ పేర్కొన్నారు.గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపెట్ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఘనంగా శనివారం సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్ మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్ బురవేణి రాజు యాదవ్ ఎక్కల దేవి చంద్రం యాదవ్ యాదవ సంఘం మల్లారెడ్డిపేట అధ్యక్షులు బండ దేవరాజు యాదవ్ వార్డు మెంబర్లు మౌనిక యాదవ్ చేకూటి పెద్ద అంజయ్య యాదవ్ శ్రవణ్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ గుడికడి శ్రీకాంత్ యాదవ్ కొమురయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహిత ఆర్ ఎంపి వైద్యుడు బొంగు మల్లేశంయాదవ్ ను బిజెపి మండల అధ్యక్షుడు కోడ రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. సేంద్రియ పద్దతిలో సేంద్రియ వ్యవసాయం చేస్తూ కొన్ని సంవత్సరాలుగా గుర్తింపు పొందిన మల్లేశం యాదవ్ ఇండి యన్ ఐకాన్ అవార్డు అవార్డు పొందడం మండలానికి గర్వకారణమని భవిష్యత్తులో వారిని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రధాన కార్యదర్శి తోట్ల మల్లేష్ యాదవ్ నాయకులు పత్తి స్వామి రాజ్ కిషనరావు శ్రావణ్ యాదవ్ దేవేందర్ యాదవ్ఓరగంటి ఎల్లం రాజు తిరుపతి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ధర్మపురి మున్సిపాలిటీ 15 వార్డులకు 52 మంది పోటీ

**-కాంగ్రెస్ 15, బిఆర్ఎస్ 15, బీజేపీ 15, స్వతంత్ర అభ్యర్థులు 7**

**సూర్య ధర్మపురి**



రెండవ ఆర్డినరీ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ధర్మపురి మున్సిపాలిటీ పరిధి లోని 15 వార్డులలో నామినేషన్ల ఉపసంహరణ కు సంబంధించి గత రెండు రోజులుగా దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం 2 న (02), మంగళవారం 3న పందొమ్మిది (19) నామినేషన్ ఉపసంహరణ దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మొత్తంగా ఇరవై ఒకటి (21) నామినేషన్లు ఉపసంహరించుకున్నారన్నారు. 15 వార్డులలో నామినేషన్ వేసిన 73 మంది అభ్యర్థులలో 21 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో, మిగిలిన 52 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో కొనసాగుతున్నారని తెలిపారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ నుంచి15,బిఆర్ఎస్ పార్టీ నుంచి 15,బీజేపీ పార్టీ నుంచి 15,స్వతంత్ర అభ్యర్థులు 7 తోకలిపి మొత్తం 52 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.

## బిజెపి పార్టీ సభ్యత్వానికి బోల్గాం నాగరాజు రాజీనామా

**సూర్య సిరిసిల్ల టౌన్**



పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కుతూ,పార్టీ నాశనానికి పాల్పడు తున్న బిజెపి జిల్లా అధ్యక్షుని వైఖరిని నిరసిస్తూ తాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ బోల్గాం నాగరాజు ప్రకటించారు.సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి పార్టీ కండువాలను కిందపడేశారు.అనంతరం రాజీనామా లేఖను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అందించారు.ఈ సందర్భంగా బోల్గం నాగరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం తాను పదో వార్డు కౌన్సిలర్ గా బిజెపి పార్టీ నుండి గెలుపొంది అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించానని ప్రజల ఆశీర్వాదంతో తిరిగి నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డవోని గోపి పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కి పార్టీతో సంబంధం లేని వారికి టికెట్లు ఇచ్చారని ఆరోపించారు.దేశం కోసం ధర్మం కోసమని చెప్పుకునే గోపి వార్డులో ఎవరికి సంబంధం లేని కొత్త వ్యక్తికి ఎందుకు టికెట్ ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు.తనపై కుట్రపూరితంగా మున్సిపల్ ఎన్నికల్లో బి ఫాం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు.నా నుండి పార్టీ సింబల్ మాత్రమే దూరం చేశారే తప్ప...నా విజయాన్ని కాదన్నారు.ఈ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచి చిన్న బోనాల ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కౌన్సిలర్ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కన్నుల పండువగా ఎల్లమ్మ దేవి బోనాలు, పట్నాల మహోత్సవం

**సూర్య రాయికల్**



డప్పు చప్పుల మధ్య,ద్యావతి పూజారుల విన్యాసాల నడుమ భక్తుల కొలహలం మధ్య గ్రామ దేవత ఎల్లమ్మ దేవి బోనాలు, పట్నాల మహోత్సవం రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో కన్నుల పండువగా ఎల్లమ్మ తల్లికి బోనాలు, పట్నాల మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఐదేళ్లకోసారి నిర్వహించే ఆలయ ఉత్సవంలో భాగంగా మంగళవారం ఇంటికో బోనంతో మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం గా సమర్పించారు.అనంతరం ఆలయంలో పట్నాలు వేసి,శివసత్తుల పునకాలతో పూజలు చేసారు.అనంతరంభక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు గుండ నాగరాజు గౌడ్,నరేష్ గౌడ్,సురేష్ గౌడ్,రాజేశం గౌడ్, రాయలింగు గౌడ్,సర్పంచ్ సంగెం కీర్తన రమేష్,గౌడ్ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డుపై పారుతున్న సాగు నీరు

**- వాహన చోదకులకు పొంచి ఉన్న ప్రమాదం**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ననుగుల, రామారావ్ పెల్లి సరిహద్దు భూముల్లో తాళ్లల్ల పోచమ్మ కు వెళ్లే దారిలో నిత్యం సాగు నీరు రోడ్డు పైకి రావడంతో వ్యవసాయ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా సాగు నీరు ప్రతి రోజు వృథాగా పారుతూ, రోడ్డు పైన నీరు నిలిచి బురద మాయం అవుతు ంది. మట్టి రోడ్డు గుంతలు పడి నీరు నిలిచి ఉండడం వల్ల వ్యవసాయ దారులకు వాహనచోదకులకు ప్రాణ సంకటం గా మారింది.దీని కారణంగా వాహన దారులకు ప్రమాదం పొంచి ఉందని కిష్టంపేట కు చెందిన వ్యవసా యదారుడు చిగుర్ల మల్లేశం మంగళవారం ఆవేదన వ్యక్తం చేసాడు.ఆ వైపు వెళ్లే వ్యవసాయ దారులు,రాకపోకలు సాగించే టూవీలర్, స్ప్రేడ్ కావడం తో పాటు ఫోర్ వీలర్ వాహన చోదకులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని బురద గుంతలు దాటు తున్నారు. నిత్యం నీరు వృథాగా పారుతున్న నేపథ్యంలో పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సాగు నీరురోడ్డు పైకి రాకుండా నియంత్రించాలని అధికారులను కోరుతున్నారని తెలిపారు.

## నూతన నియామకం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్రసహాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నేదురి మధు ఆధ్వర్యం లో నూతన కమిటీ ని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అధ్యక్షులుగా గసికంటి జోషఫ్, ఉపాధ్య క్షులుగా చెన్నవేణి నరేష్, ప్రధానకార్యదర్శిగా అరెల్లి సత్తయ్య, కోశాధికారిగా ఏనుగుల శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా మల్యాల కమలాకర్, సహాయక కార్యదర్శిగా పొక్కిలి ప్రవీణ్ ఎన్నికయ్యారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధిస్తాం

## - ఇక్కడ పోలీసులు కాంగ్రెస్ పార్టీ సేవకులుగా మారిపోయారు
## - మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొంతమంది వ్యక్తులు గుండాలుగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అయినప్పటికీ మెజారిటీ స్థానాలు సాధించి తీరుతామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మళ్లీ జాఫర్ జామానాకు మించి రౌడీయిజం మొదలైందని ఆందోళన వ్యక్తం చేశారు. పురపాలక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక తమ అభ్యర్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కొంతమంది పోలీసు అధికారులు పోలీస్ స్టేషన్ లకు పిలిపించి, నామినేషన్ ఉపసంహరణ చేసుకోవాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీకి సేవకులుగా మారిపోయారని వారి సేవలో పోలీసులు తరిస్తున్నారని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన తో ప్రజలు విసిగి వేసారి పోయారని, పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు చరమగీతం పట్టడం ఖాయమని అన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, బీఆర్ఎస్ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, చల్లా రవీందర్ రెడ్డి, దుర్గా రావు, చెలకలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, బుర్ర శంకర్ గౌడ్, బుర్ర వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి ముస్కుల వామన ప్రదీప్ రెడ్డి రాజీనామా

## - 22 ఏళ్ల కాషాయ సేవ తర్వాత కీలక నిర్ణయం

**సూర్య కరీంనగర్**



గత 22 సంవత్సరాలుగా కరీంనగర్ నగరంలో భారతీయ జనతా పార్టీలో కరడుగట్టిన కాషాయ సైనికుడిగా, క్రియాశీల కార్యకర్తగా సేవలందించిన ముస్కుల వామన ప్రదీప్ రెడ్డి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. డివిజన్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారాలు, సంస్థాగత బాధ్యతల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పూర్తి నిబద్ధతతో పనిచేశానని ఆయన తెలిపారు. గత రెండు పర్యాయాలుగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తన డివిజన్ (పాత 35వ, ప్రస్తుతం 44వ డివిజన్)లో సామాజిక వర్గానికి అనుకూలంగా రిజర్వేషన్ వచ్చిన నేపథ్యంలో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని నామినేషన్ సమర్పించినప్పటికీ, రెండు సార్లు పక్కన పెట్టడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత ఆశాభంగం కాదని, నిబద్ధత గల కార్యకర్తగా ఎదురైన అవమానకర పరిస్థితిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి వ్యక్తిగత లాభాలను ఆశించకుండా పార్టీ బలోపేతం కోసమే పనిచేసినప్పటికీ, నిజాయితీగా సేవలందించిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం లభించని పరిస్థితులు తనను ఈ నిర్ణయానికి నెట్టాయని తెలిపారు. పార్టీ పట్ల తనకు ఇప్పటికీ గౌరవం ఉందని స్పష్టం చేసిన ఆయన, ఆత్మగౌరవానికి, ప్రజాసేవ లక్ష్యాలకు విరుద్ధంగా మారిన పరిస్థితుల్లో ఇకపై పార్టీలో కొనసాగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ సభ్యత్వానికి, పార్టీకి సంబంధించిన అన్ని హోదాలు, బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రాజకీయ ప్రయాణంలో తనకు తోడ్పాటునిచ్చిన డివిజన్ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, పార్టీ నాయకత్వానికి, సహచర కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కారు గుర్తుకు ఓటువేస్తే కేసిఆర్ కేటీఆర్‌లకు వేసినట్లే

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ బరిలో నిలిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సహకరిస్తే చీరాల బిల్లులు ఆపేస్తామని యజమానులు ఆసాములను కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆరోపించారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ...గతంలో ఎన్నడూ లేనివిధంగా బిఆర్ ఎస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ టికెట్ల కోసం అభ్యర్థులు పోటీపడ్డారని అన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై చాలామంది టిఆర్ఎస్ పార్టీ టికెట్ కావాలని ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో గెలిచి ప్రస్తుతం చతికిల పడిందన్నారు. మున్సిపాలిటీలలో అభ్యర్థులు ఎవరైనా కారు గుర్తుకు ఓటు వేస్తే కేసిఆర్ కేటీఆర్‌లకు వేసినట్లేనని భావిస్తున్నారని అన్నారు. ఐదు సార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్ ప్రతి వార్డుపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నందున ప్రజల అభిప్రాయాన్ని తీసుకొని వారు సూచించిన అభ్యర్థులకే టికెట్లు ఇచ్చారని గుర్తు చేశారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలలో అభ్యర్థులు కరువయ్యారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తుందని ఏ ఒక్క కొత్త పథకాన్ని ప్రవేశపెట్టలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ఇండ్లపై దాడులు జరపడం ఆపాలని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు సహకరిస్తే బతుకమ్మ చీరలు ఆపేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,స్కబ్ చైర్మన్ కొండూరి రవీందరావు,సీనియర్ నాయకులు చీటీ నర్సింగారావు, బొల్లి రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

- జిల్లావ్యాప్తంగా 13,381 బస్తాల ఎరువుల బుకింగ్
- జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్‌లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులు యాప్ ద్వారా 13,381 ఎరువుల బస్తాలు బుకింగ్ చేశారని, 9,436 బస్తాలు కొనుగోలు చేశారని వెల్లడించారు. అన్ని చోట్ల రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు.

## బిఎల్ఓ లు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బిఎల్.ఓలు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బి.ఎస్. లత అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఎస్ వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయాలని వివరాలు సరిచూడాలన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని సూచించారు. వయస్సు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫోటోలు మరియు ఆధార పత్రాలను పరిశీలించాలని తెలిపారు. ఫారమ్ 6, 7, 8లను సక్రమంగా స్వీకరించాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయాలన్నారు. డూప్లికేట్ నమోదులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. మొబైల్ యాప్‌ల ద్వారా డేటా అప్‌లోడ్ చేయాలన్నారు. పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అందరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పట్టణ,గ్రామ వార్డు స్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రాం మోహన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ వరందన్, బి ఎల్ వో లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై పరిశీలన


**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాలు ఆలస్యం కాకుండా నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఎంపీడీఓ స్నిగ్ధ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందేలా పనులు వేగవంతం చేయాలని అన్నారు. నిర్మాణ నాణ్యతపై రాజీ పడకూడదని స్పష్టం చేశారు. సర్పంచ్ కుంటేల్లి నాగరాజు మాట్లాడుతూ, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయడం ద్వారా పేద కుటుంబాలకు భద్రతతో కూడిన నివాసం అందించడమే లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ ఆరిఫ్ పాషా, మిషన్ భగీరథ ఏఈ కల్పన, పంచాయతీ కార్యదర్శి రంగు అభిలాష్, వార్డ్ సభ్యులు నీరటి వంశీ, బుర్ర రమేష్, భాధవేని కనుక సిద్ది రాములు తదితరులు ఉన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన చిప్ప పుష్పలతకు రూ. 2.50 లక్షల ఎల్ఓసిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరారు. దీంతో ఈమె వైద్య ఖర్చులకు ఈ నిధులను మంజూరు చేయగా ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఆమె బందువులకు అందించారు.